సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
గురువారం | 4 జనవరి 2024 | పేజీలు 8

# చేనేత సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యమివ్వండి

**రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం మీడియా విభాగ ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు డిమాండ్**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని చేనేత సామాజిక వర్గాలకు చెందిన వారికి రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి తగిన గుర్తింపు ఇవ్వాలని రాజకీయ పార్టీలను రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం మీడియా విభాగ ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు కోరారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత ఉపకులమైన దేవాంగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, ముందుకు వచ్చే రాజకీయ పార్టీకే మద్దతుగా నిలుస్తామని స్పష్టం చేశారు. నాడు స్వతంత్ర పోరాటంలో జాతీయ జెండాలో రాట్నం ప్రాధాన్యతను ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తు ఎరగాలన్నారు. జనాభాలో మేమెంతో– మాకంత అవకాశాన్ని కల్పించాలన్నారు. బీసీ బి3లో చేనేత కుల వృత్తిగా జీవించే దేవాంగ కులానికి ప్రధాన రాజకీయ పార్టీలలో నిస్వార్థంగా కృషి చేస్తున్న చేనేత దేవాంగ వర్గానికి సంబంధించిన, దేవాంగ చేనేత కులాల వారికి సరైన ప్రాతినిధ్యం ఇస్తూ, ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దీనివలన రాష్ట్రవ్యాప్తంగా దేవాంగ, చేనేతల అభివృద్ధి మిగతా 2 లో

# పేద ప్రజల అభివృద్దే జగనన్న ప్రధాన లక్ష్యం

**ప్రతి ఒక్కరు గుండెల్లో గూడు కట్టుకున్న జగనన్న - రాష్ట్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్యే వెంకటే గౌడ**





**వి.కోట మేజర్ న్యూస్**

వి.కోట పేద ప్రజల అభివద్దే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం ముందుకు వెళ్తొందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ప్రభుత్వం పెంచిన పించన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా చెప్పిన మాట ప్రకారం మూడు వేల రూపాయలు పెన్షన్ పెంచి ఆ సొమ్ము లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. గతంలో టిడిపి పాలనలో చెప్పే మాటలకు చేతలకు పొంతన ఉండేది కాదని తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వమని తెలిపారు. గడపగడపకు మిగతా 2 లో

# కొత్తపల్లి మిట్ట వద్ద అంగన్వాడి కార్యకర్తలు అరెస్ట్



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట వద్ద చిత్తూరు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగనవాడి కార్యకర్తలు ఎస్ఆర్ పురం పోలీస్ సిబ్బంది అరెస్ట్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలను అరెస్టు చేయడంతో ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట దీపికా కళ్యాణ మండపం దగ్గర ఆటో, బస్సులో ప్రయాణిస్తున్న అంగన్వాడి కార్యకర్తలను బస్సు , ఆపి అరెస్టు చేయడంతో అంగన్వాడి కార్యకర్తలు చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారిపై ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం మిగతా 2 లో

# అవ్వ తాతల కళ్ళలో ఆనందం

**- తిరుపతి జిల్లాలో 2,74,894 మంది పింఛన్ లబ్ధిదారులు..**

**- రూ. 81.93 కోట్లు పింఛన్ నిధులు పంపిణీ: జిల్లా కలెక్టర్‌లి**

**- అర్హతే ప్రామాణికం.. పేద,బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు : తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**- దేశంలో ఎక్కడా లేని విధంగా తలుపు తట్టి పింఛన్ అందజేత : ఎమ్మెల్సీ సిపాయి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జన సంక్షేమమే లక్ష్యంగా, అర్హతే ప్రామాణికంగా కుల, వర్గ పార్టీ వివక్ష లేకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుకను లబ్దిదారులకు సూర్యుడు ఉదయించకనే తలుపు తట్టి వారి గడప వద్దకే వెళ్లి పింఛన్ అందించడం జరుగుతోందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. మానవత్వం గల, మనసున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి అంకిత భావానికి నిదర్శనం రూ.3 వేల పింఛన్ పెంపుగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభివర్ణించారు. చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంగా జిల్లా స్థాయిలో రూ.3 వేల పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరై ప్రారంభించారు. అంతకుముందు రాష్ట్ర వ్యాప్తంగా కాకినాడలో పింఛన్ పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం ప్రసంగాన్ని పెద్ద స్క్రీన్ ల ఏర్పాటుతో ప్రదర్శించారు. వృద్దులతో పాటు ముఖ్య అతిథులు వీక్షించారు. అంతకుముందు సిఎం సందేశం చదివి ప్రజలకు వినిపించారు. వైఎస్ ఆర్ పింఛన్ కానుక పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విడతల వారీగా పింఛన్ పెంచుకుంటూ ఈ జనవరి నెల నుండి రూ.3 వేలకి పెంచుతూ వైయస్సార్ పింఛన్ కానుక ఉత్సవాల పండుగ ముందుగానే వచ్చిందన్నారు. మన తిరుపతి జిల్లాలో ఈ జనవరి నెల పెంచిన పింఛన్ కానుక తో 2,74,894 మంది వృద్ధాప్య, వితంతు, ఒంటరి, మహిళ, మత్స్యకార, చేనేత కల్లుగీత, చర్మకారులకు రూ. 82 కోట్లు మేర పింఛన్ అందించనున్నట్లు తెలిపారు. పింఛన్లు తొలగిస్తున్నట్లు అనుమానాలు అవసరం లేదన్నారు. అర్హత ఉంటే చాలు ఎలాంటి వివక్ష లేకుండా లంచాలకు తావులేకుండా అన్ని వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. మరో మిగతా 2 లో

# ప్రజాస్వామ్యం ఓటు హక్కు అత్యంత కీలకం..!

**- ఒక వ్యక్తికి ఒక చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలి**

**- ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి - రెండు, మూడు చోట్లు ఓటు హక్కు ఉన్న వాటిని తొలగించాలి - కలెక్టర్ కు టీడీపీ మహిళా పులివర్తి సుధారెడ్డి నేత వినతి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. బుధవారం పులివర్తి సుధారెడ్డి, నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి పరిసర నియోజకవర్గాలైన పూతలపట్టు, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల ఓటర్లు చంద్రగిరి ఓటరు జాబితాలో నమోదైనట్లు ... ఆ ఆధారాలను కలెక్టర్ కు అందజేశామని చెప్పారు. ఇలా రెండు, మూడు నియోజకవర్గాల్లో ఉన్న ఓటర్లను జాబితాను నుంచి తొలగించాలని కోరారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశామని అయినా స్పందన లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని అభ్యర్థించారు.

# మౌలిక వసతులు కల్పించాలి

**: కలెక్టర్‌కు వినతి**



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** పుత్తూరు పట్టణంలోని టిట్కో ఇండ్ల పక్కన ఉన్న జ్యోతి బస్ నగర్‌లో మౌలిక వసతులతో పాటు ఎంజాయ్మెంట్ పట్టాలు లబ్ధిదారులకు కల్పించాలని సిపిఎం పార్టీ సభ్యులు ఆర్ వెంకటేష్ వై నందయ్య తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు గాని వారికి వసతులు మిగతా 2 లో

# మహిళల తేజోమూర్తి సావిత్రి భాయి పూలే

**- డాక్టర్ శారద,వక్తలు**



**పలమనేరు మేజర్ న్యూస్ :** మహిళల తేజోమూర్తి, మహిళలను అక్షరాలతో ఆత్మ విశ్వాసం నింపిన చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలేనని డాక్టర్ శారద, కార్యక్రమం లో పాల్గొన్నవక్తలు పేర్కొన్నారు. బుదవారం పలమనేరు పట్టణ మందలి బీసీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ సర్వీసు సెంటర్ లో 193 వ సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా పలమనేరు నియోజకవర్గం పరిధిలో పనిచేస్తూ తమ వృత్తిలో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తున్న 15 మంది మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శారద మాట్లాడుతూ మహిళా స్వేచ్ఛ, సమానత్వా లకు చిహ్నం, గురువుకు నిజమైన నిదర్శనం, సామాజికోద్యమానికి పునాది, బాలికల విద్య, స్త్రీలు, బడుగుల కోసం జీవితాన్ని ఫణంగా పెట్టిన ఆదర్శమూర్తి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు.ఏంబిసి రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి మాట్లాడుతూ..... పీడిత జాతుల విముక్తి ప్రదాత, ఆధునిక భారతదేశ చరిత్ర లో కుల వ్యవస్థను సమగ్రంగా విశ్లేషించి, బడుగు బలహీనవర్గాలకు పాఠాలు చెప్పిన తొలి ఉపాధ్యాయురాలు , స్త్రీ ఇంటి నుండి బయటకు రాకుండా అగ్రవర్ణాల ఆధిపత్యం ఉండే వ్యవస్థ ఉన్న కాలం లోనే మహిళల కోసం ప్రత్యేక విద్యా సంస్థలు నెలకొల్పిన తొలి సామాజిక విప్లవకారిణి , మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు.

కార్యక్రమంలో **సత్కారం పొందినవారు** ఆర్.రమ, ప్రసన్న లక్ష్మి ,కళావతి, లీలా మాధవి, సంగీత, రమా రాణి, కవిత, వరలక్ష్మి, అన్నపూర్ణ,సుమిత్ర, విజయ, యమున, శిరీష, సుజాతలు వున్నారు.ఈ కార్యక్రమంలో ఇంకనూ రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరభద్ర గౌడు, పాపయ్య, లయన్స్ క్లబ్ ఛైర్మన్ రఘు, ఉపాధ్యాయులు గిరిధరమూర్తి, సుదర్శనాచారి, గురుమూర్తి,ఏ.ఆర్. కుమార్, భాస్కర్, లక్ష్మి నారాయణ, శంకర్, హరి,షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ తాతల కళ్ళలో ఆనందం

రెండు పండుగలు వైఎస్ఆర్ ఆసరా, చేయూత రానున్నాయని వెల్లడించారు. చెప్పిన మాటను నిలబెట్టుకుని ప్రజలకు సంక్షేమ ఫలాలు సంక్షేమ క్యాలెండర్ మేరకు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం అని కొనియాడారు. ఒకవేళ పెన్షన్ రావడం లేదని ఏమైన ఇబ్బందులు తలెత్తితే మీ గ్రామ, వార్డు వాలంటీర్, గ్రామ వార్డు సచివాలయాన్ని సంప్రదించాలని, అర్హత ఉంటే చాలు మీకు పెన్షన్ అందేలా అన్ని విధాల సహాయం చేస్తారని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతోందన్నారు. పెన్షన్ కానుక అంచెలంచెలుగా పెంచుతూ నేడు రూ. 3 వేలకు ఈ నెల నుండి పంపిణీ చేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. మన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడం పట్ల గర్వంగా ఉందన్నారు. విద్యా, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం మన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ చికిత్స మొత్తాన్ని 5 లక్షల నుండి 25 లక్షల వరకు పెంచారన్నారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజా సంకల్ప యాత్రలో అవ్వ తాతల కష్టాలను దగ్గర నుండి చూసి, ప్రజల కన్నీటి గాథలను స్వయంగా చూసి చలించి పోయారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ చెప్పులు అరిగేలా తిరగడం, వివక్ష ఉండేవన్నారు. నేడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లంచాలకు తావులేకుండా, పారదర్శకంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలియజేశారు. సమర్థవంతమైన పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్నా, కరోనా కష్టాలు వెంటాడినప్పటికీ అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు, దివ్యాంగులకు, దీర్ఘ వ్యాధిగ్రస్తులకు ముఖాల్లో ఆనందం చూడాలని పరితపించారు. అందుకు అనుగుణంగా తపనతో పింఛన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ అందజేస్తున్నారు. ఈ నూతన సంవత్సరంలో పెన్షన్ ను రూ. 2,750 నుండి నెలకు రూ. 3 వేలుగా పెంచడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. యర్రావారిపాలెం, పాకాల మండలాల్లో కూడా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో 45,550 పింఛన్ లబ్ధిదారులు ఉండగా, 535 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

మొత్తం రూ. 13.82 కోట్ల పింఛన్ నిధులు పంపిణీ జరుగుతుందని వివరించారు. సీఎం జగన్ స్ఫూర్తితో చంద్రగిరి అభివృద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేశారని తుడా ఛైర్మెన్ కొనియాడారు. వీరి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవకుడిగా ప్రజల మన్ననలు పొందుతానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో నన్ను ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. పింఛన్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించిన ప్రాంతాల్లో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఏ పథక సంచాలకులు జ్యోతి, ఎంపీపీ యుగంధర్ రెడ్డి, సర్పంచ్ మోహన్, మనోహర్, ఎంపిడిఓ దేవేంద్ర బాబు తహశీల్దార్ లోకేశ్వరి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# కొత్తపల్లి మిట్ట వద్ద అంగన్వాడి కార్యకర్తలు అరెస్ట్

దోపిడి రాజ్యం, భగభగ మండే సూర్యుడు అంగన్వాడి సత్తా చూడు అంటూ నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. చిత్తూరు కలెక్టరేట్ ముట్టడికి నగిరి, నింద్ర, పుత్తూరు, కార్వేటినగరం, పచ్చికాపల్లం, వెదురుకుప్పం నుంచి బయలుదేరిన అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేశారు.

# పేద ప్రజల అభివృద్దే జగనన్న ప్రధాన లక్ష్యం

మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. మండలంలో జగనన్న ప్రభుత్వం సుమారు 11,569 పెన్షన్లకు గాను 3 కోట్ల 50లక్ష రూపాయలు చెల్లిస్తోందని తెలిపారు.తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2019 సంవత్సరంలో 2250 రూపాయలు,2022 జనవరిలో 2,500 రూపాయలు,2023 జనవరిలో రు.2750, ప్రస్తుతం2024లో తాజాగా రూ.3000 పెన్షన్లను పెంచి అర్హులైన వారికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందజేస్తున్నారని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో మరల పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి కె. యువరాజ్, రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు, మండల కన్వీనర్ మరియు ఏపీ.ఆర్.డిసి డైరెక్టర్ డి.ఆర్ బలాగురునాథ్, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ సలహాలు సభ్యులు అమర్నాథ్ శ్రీనివాసులు గౌస్, వైస్ యం.పి.పి లు తమీమ్ ఖాన్, లక్ష్మణ్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్,సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి,గోపిరెడ్డి,నేతలు దవనం భక్త, కిషోర్ గౌడ్, శ్రీనివాసులు,పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు తాసిల్దార్ చిట్టిబాబు,ఎంపీడీవో మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# చేనేత సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యమివ్వండి

రాజ్యాధికారి చెందుతూ దిశగా అవకాశం ఉంటుందన్నారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు1/6% చేనేత సామాజిక వర్గానికి చెందినవారు ఉన్నారని తెలిపారు. ఆశలు కల్పించి, సేవలు చేయించుకుని, చివరి నిమిషంలో విడిచిపెడితే, దాని పర్యవసానం సామాజిక వర్గాలపై ఖచ్చితంగా పడుతుందన్నారు. ఇందులో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త చందన నాగేశ్వర్, నిత్యం ప్రజల్లో ఉంటూ తనదైన శైలిలో సేవలు అందిస్తూనే ఉన్నారని, ఆయన ను అలాగే కొనసాగించాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. అలాగే చీరాల, లాంటి చేనేత ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలలో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నమ్మకస్థులకు, వీర విధేయులకు చేనేత సామాజిక వర్గం నుండి అవకాశం కల్పించాలని ప్రధాన రాజకీయ పార్టీలకు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా దేవాంగ చేనేత నాయకులు కృష్ణయ్య, శేఖరయ్య, వెంకటరమణయ్య, మునిస్వామి, మునిరాజా, రామయ్య పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

లేక ఇబ్బందులు పడుతున్నారని ఇళ్ల స్థలాలు ఇచ్చిన వారందరూ ఇల్లు కట్టుకుని అందులో ఇంటి పన్ను కరెంటు బిల్లు చెల్లిస్తున్నారని అయితే వారికి రోడ్లు లేక డ్రైనేజీ లేక త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని దీనిని కలెక్టర్ వెంటనే స్పందించి వారికి పరిష్కారం చూపాలని వారు కోరారు. అలాగే ఇచ్చిన స్థలాలకు ఎంజాయ్మెంట్ పత్రాలను అందించాలన్నారు. ఈ విషయమై పుత్తూరు తాసిల్దార్ కు మున్సిపల్ కమిషనర్ గారికి పలుమార్లు విన్నవించిన వారు స్పందించడం లేదని ఇదిలాగే కొనసాగితే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ఘనంగా సావిత్రి బాయి జయంతి

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**

చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు భారతదేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు రెడ్డి ప్రసంగిస్తూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించడానికి ఆనాటి ఎందరో మహిళ యొక్క త్యాగ ఫలితమే అని వ్యాఖ్యానించారు ముఖ్యంగా మహిళలు విద్యారంగంలో పురోభివృద్ధి సాధించడానికి శ్రీమతి సావిత్రిబాయి పూలే ఎనలేని సేవ చేశారని కొనియాడారు ఉపాధ్యాయురాలు భారతి మరియు పరిమళ మేడం ప్రసంగిస్తూ మేము ఈ పాఠశాలలో చదువులు చెబుతూ మీ ముందు నిలుచున్నామంటే దానికి కారణం ఆనాడు సావిత్రిబాయి పూలే చేసినటువంటి కృషి అని తెలియజేయడం జరిగింది కావున మన మన మహిళలందరూ కూడా సావిత్రిబాయి పూలే పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అరుణకుమారి విజయలక్ష్మి పూర్ణిమ సుమిత్ర కవిత కళ్యాణ భారతి ప్రతిమ పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి కి టీకాల కార్యక్రమం



**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**

మండలం లోని పొదలపల్లి నందు నేడు నలబై పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని చౌడేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భముగా డాక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన జ్వరం,నీరసం కల్గిఉండి,కొద్దిపాటి ఎండకు రొప్పడం,చూడిపశువులు ఈసుకపోవడం,ఎద్దులలో పనిసామర్థ్యం తగ్గిపోవడం వంటి లక్షణాలు కలిగి ఉంటాయి.ఈ వ్యాధి సోకడం వలన కలిగే నష్టాలు పాలు పితికే పశువులలో పాలశాతం గణనీయంగా తగ్గిపోవడం,ఎద్దులలో పనిసామర్థ్యం తగ్గిపోవడం, చిన్న చిన్న దూడలు చనిపోతుంటాయి.గిట్టలు ఊడిపోవడం ,నాలుక పైన బొబ్బలు రావడం జరుగుతుంది.వ్యాధిని గుర్తచిన వెంటనే డాక్టర్ సలహాతో వైద్యం చేయించాలి.నిర్లక్ష్యం వహిస్తే పశువులు మరణించే ప్రమాదం ఉందని ఆయన తెల్పాడు.అలాగే మన ప్రభుత్వం వారు 2 జనవరి 2024 నుండి 31 జనవరి 2024 వరకు ప్రతి గ్రామం లోనూ వైద్యసిబ్బంది సహాయంతో గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నారు.కాబట్టి ప్రతి రైతు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని,మన చౌడేపల్లి మండలానికి 15000 డోసుల గాలికుంటు వ్యాక్సిన్ వచ్చిందని పశువైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట రెడ్డి ప్రసాద్,బాలాజీ,పాడి రైతులు పాల్గొన్నారు.

## కాణిపాకం వినాయకునికి రూ 2 లక్షలు విరాళం



**ఐరాల, (మేజర్ న్యూస్)**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టకి 50,001 రూపాయాలు,స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కి1,51,116 రూపాయలు చొప్పున మొత్తం 2,01,117 రూపాయలను విజయవాడకు చెందిన షణ్ముఖ అనేదాత,కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం విరాళంగా ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎం.మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు చేతుల మీదకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ విరాళా దాతలకు. ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్, ఆలయ ఈవో ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయ ట్రస్టుబోర్డు కోఫీషియో సభ్యులు యన్.సోమశేఖర్,పనేంద్ర కుమార్ శర్మ టెంపుల్ ఇన్ విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొలమాసనపల్లి లో ఎపి వై నీడ్స్ జగన్ కార్యక్రమం



**పలమనేరు మేజర్ న్యూస్**

రూరల్ మండలంలోని కొలమాసనపల్లి గ్రామ సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎన్. వెంకటే గౌడ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు,పలు అభివృద్ధి పనులకు సంబంధించి బోర్డులతో పాటు వైసీపీ జెండాలను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలు చంద్రబాబు ను విశ్వసించి. మూడు సార్లు ముఖ్యమంత్రి ని చేస్తే, రాష్ట్ర ప్రజలకు ఆయన చేసింది ఏమిటి?? తెలుగుదేశం పార్టీ హయాంలో కొందరికే సంక్షేమ పథకాలు అందితే.. నేడు జగన్మోహన్ రెడ్డి గారి సారథ్యం కుల, మత, రాజకీయాలకు అతీతంగా పథకాలను ప్రతి ఇంటికి చేరుస్తున్నామని తెలిపారు.

నాలుగున్నరేళ్ల క్రితం పలమనేరు నియోజకవర్గం ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉంది? అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరాను. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు కల్లిబొల్లి కబుర్లు చెబుతారని, వీటిని నమ్మొద్దు. పలమనేరు నియోజకవర్గంలో జరిగిన మార్పును గమనించాలని కోరారు..

పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి సచివాలయం వద్ద జరిగే " వై ఏపీ నీడ్స్ జగన్ " కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు అక్కడికి వెళ్లుటకు ఏర్పాటుచేసిన భారీ బైక్ ర్యాలీ లో పాల్గొని, ఘన స్వాగతం ఘనంగా పలికారు.ఈ కార్యక్రమం లో వైసిపీ నాయకులు ఆర్ వి ఎస్ బోస్,ఎంపిపి రోజా,జడ్ పి టి సి మల్లికా రంగనాథం,రూరల్ మండలం కన్వీనర్ బాలాజీ నాయుడు,ఏరియా ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ చెంగారెడ్డి,సింగిల్ విండో ఛైర్మన్ రాజారెడ్డి,వై స్ ఎంపిపి గజేంద్ర,సర్పంచ్ గోవిందస్వామి తో పాటు ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,నాయకులు,ప్రజలు పాల్గున్నారు

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

**గుడిపల్లి, మేజర్ న్యూస్:**



భారతీయ సంఘ సంస్కర్త, భారతదేశ మొదటి ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నాడు ద్రావిడ విశ్వవిద్యాలయం ఎస్సీ ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి మాట్లాడుతూ సావిత్రి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయులుగా పని చేసే క్రమంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, నిరుత్సాహమన్నది ఎరుగక అనేకమంది మహిళలను విద్యవంతులుగా చేసిన కృషిఫలితమే నేడు అనేక మంది మహిళలు ఉన్నత ఉద్యోగులుగా జీవిస్తున్నారని సావిత్రి పూలే సేవలను కొనియాడుతూ సందేశాన్నందించారు. పూణేలో సావిత్రిబాయి పూలే విశ్వవిద్యాలయం కూడా ఉందని తెలియజేశారు. అదేవిధంగా మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. రెక్టారు ఆచార్య టి. అనురాధ మాట్లాడుతూ సావిత్రి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర చదువుకొని అనేక మంది మహిళలను విద్యవంతులను చేసే కార్యక్రమంలో దీక్షగా పాల్గొన్నారని తెలియజేశారు. కులసచివులు ఆచార్య ఏకే వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పని చేసి మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు. మహిళా ఉపాధ్యాయు రాలిగా పూణే వీధుల్లో అనేక ఆటంకాలు ఎదురైనా లెక్కచే యకుండా అనేకమంది విద్యావంతులు చేసిన ఘనత సావిత్రిబాయి పూలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. జి. శైలమ్మ, ఎస్సీ, ఎస్టీ సెల్ కో ఆర్డినేటర్, డా శ్రీప్రియ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థు లు పిఆర్వో డా. యమ్ ఎస్. దుర్గా ప్రవీణ్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అక్రమ మద్యాన్ని అమ్మితే చట్ట పరమైన చర్యలు తప్పవు

**శాంతిపురం మేజర్ న్యూస్**



మండల పరిధిలోని గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యాన్ని అమ్మడం గాని తరలించడం గాని చేయడం చట్టపరంగా నేరమని, గ్రామాలలో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వాటిపై ప్రజలు కూడా వాటిని అడ్డుకోవడానికి ప్రజలు వారి యొక్క బాధ్యతగా భావించి సహకరించాలని ఎవరైనా మద్యాన్ని గ్రామాలలో అమ్ముతున్నా తరలిస్తున్నా మాకు సమాచారాన్ని అందించాలని ప్రజలను ఎస్సై వి సుమన్ కోరారు. యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి వారి యొక్క మంచి భవిష్యత్తు పై శ్రద్ధపెట్టి మంచి అభివృద్ధిలోకి రావాలని కోరారు.

## సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మె కు సంఘీభావంగా మద్దతు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:**

ఎస్ఆర్ పురం మండలం విద్యా వనరుల కార్యాలయం లో విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మె కు సంఘీభావంగా మద్దతు తెలియజేస్తూ ఎస్ఆర్ పురం యుటిఎఫ్ ,ఎస్ టి యు, ఏపీటీఎఫ్ యూనియన్లు, ఉపాధ్యాయ బృందం బుధవారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వము సమగ్ర శిక్ష సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి,వెంటనే రేగులైజేషన్ చేయాలలి. అలాగే పెండింగ్ లో వున్నా వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు . మండల స్థాయిలో పనిచేస్తున్నటువంటి డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఎంఐఎస్ కోఆర్డినేటర్ మరియు సిఆర్పిలు అలాగే పి టి ఐ.లు మెసెంజర్లు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేస్తూ సంఘీభావంగా మండలంలోని ఉపాధ్యాయులందరూ ఏకైక భావనతో వారికి దిగ్విజయంగా వారి పోరాటం సాధించుకోవాలని తెలియజేస్తూ 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.

# టీడీపీలోనే బలిజలు అభివృద్ధి

**- రాజకీయ కక్ష సాధింపుతోనే బలిజ నాయకులు పై దాడులు, అక్రమ కేసులు.**

**- బలిజల పై వైసీపీ చిన్న చూపు వలనే కాపు కమ్యునిటి భవనం నిలుపుదల.**

**-తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉంటామని బలిజ సంఘం నేతలు.**








**కుప్పం,మేజర్ న్యూస్ :**

కుప్పం నియోజకర్గంలో బలిజలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకురావడానికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీయేనని టీడీపీ బలిజ నాయకులు పేర్కొన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల బలిజ సభ్యులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బలిజల భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కుప్పం నియోజకవర్గం లో అన్ని గ్రామాలలో బలిజ కులస్తులు స్థితిగతులు గురించి చర్చించారు. రాబోవు 15 రోజుల్లో ప్రతి బూతులోని ఉన్న బలిజ ఓటర్లను గుర్తించాలని నిర్ణయించారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తిలోకనాయుడు ఆరోగ్యం గురించి వారి కుటుంబ పరిస్థితుల గురించి చర్చించి అతని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ హాయంలో కుప్పం నియోజకవర్గంలో బలిజ కులస్తులకు జరిగిన మేలును గుర్తు చేసుకున్నారు.ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో బలిజ కులస్తులకు అన్యాయమే జరిగిందని,రాజకీయ కక్ష సాధింపుతో బలిజ నాయకులు పై దాడులు చేసి.. అక్రమ పెట్టీ టార్గెట్ చేస్తూన్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు బలిజలకు కల్పించిన 5% రిజర్వేషన్ మళ్లీ ఈ ప్రభుత్వం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ఒక్కొక్క కన్వీనర్ లేదా త్రిసభ్య కమిటీ నియమించాలని నిర్ణయించారు.వ్యక్తిగత బలం కాదు, పార్టీ బలం పెంచడమే ప్రధానాంశంగా పనిచేయాలని విజ్ఞప్తి చేసారు.టిడిపి అధినేత చంద్రబాబుకు 2024 ఎన్నికల్లో కుప్పంలో లక్ష మెజార్టీ లక్ష్యంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని బలిజ కులస్తులు ఐక్యమత్య%శీ%గా ఉండి మేజర్ పాత్ర పోషించారని నిర్ణయించారు. బలిజల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు ఇచ్చిన భూమినీ మరియు కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం ప్రయత్నం చేయాలని చర్చించారు. ఈ నాలుగున్నర సంవత్సరాల నుండి తెలుగు దేశం పార్టీ బలజ కులస్తులకు కల్పించిన అవకాశాల గురించి చర్చించారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పం నియోజకవర్గంలో బలిజ కులస్తులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప...బలిజలకు ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బలిజ కులస్తులను వైసీపీ నాయకులు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు లక్ష మెజార్టీ కోసం తామంతా కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉంటామని బలిజ సంఘం నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పి,ఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, సత్యేంద్ర శేఖర్, ఆర్ ఆర్ రవి, గోపీనాథ్, సోమశేఖర్,, రాళ్ళబుదుగురు కుమార్, మణి, బెండన కుప్పం, వెంకటరమణ బాబు, వేపూరు మిట్టపల్లి చలపతి,లోకేష్, డీకే పల్లి మణి, సురేష్,మంజునాథ్, సతీష్ కుమార్, అసూయమ్మ ,సుగుణమ్మ మరియు నాలుగు మండలాల బలిజ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ ఆరోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యం

**కుప్పం, మేజర్ న్యూస్:**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారనీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు.కుప్పం మున్సిపాలిటీ 7, 8 వ వార్డుల సచివాలయాలకు సంబంధించిన స్థానిక వార్డు కౌన్సిలర్లు నాగరాజు, గణపతిల ఆధ్వర్యంలో కుప్పం కొత్తపేటలో ఉండు అర్బన్ హెల్త్ సెంటర్లో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, మొదటి వైస్ చైర్మన్ మునస్వామిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇంత వరకు మొదటి విడతగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని సచివాలయంలో ప్రారంభించడం జరిగింది అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి వివిధ జబ్బులు ఉన్న వారిని గుర్తించి వారి ఆధార్ కార్డు సాయంతో రిజిస్ట్రేషన్ చేయడం చేసి అందరికీ చికిత్స అందించడం, వారికి అన్ని వ్యాధులకు టాబ్లెట్ కూడా ఇవ్వడం జరిగింది.. అన్నారు.అదే విధంగా బుదవారం లాంచనంగా రెండో విడత ఆరోగ్య సురక్షను ప్రారంభించడం జరిగింది అన్నారు.ఇంత వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మరియు నూతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అన్ని విధాలుగా చికిత్స ఉచితంగా చేయబడుతుంది అని తెలిపారు .కొత్తపేటలో అందుబాటులో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా మళ్లీ చేసుకోవాలని, మన కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌ని ఎమ్మెల్యేగా చేసుకావాలని పిలుపునిచ్చారు.చిత్తూరు జిల్లా పెద్దలు పార్లమెంట్ సభ్యులు ఎం.పీ రెడ్డెప్పని మళ్లీ ఎంపీగా చేసుకొని ముఖ్యమంత్రి అందిస్తున్న సుస్థిర పాలన ఇలాగే కొనసాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, 17 వార్డ్ కౌన్సిలర్ రంగన్న,1 వ వార్డ్ కౌన్సిలర్ జగన్, మైనార్టీ అధ్యక్షులు సర్దార్ భాషా, ఎక్స్ ఎంపీటీసీ వెంకట్రామయ్య, కో కన్వీనర్ జయశంకర్, మరియు అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు, ఏఎన్ఎం నర్సులు, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంబరంలా నూతన మరియు పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**శాంతిపురం మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన నూతన పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది,ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, నూతన సంవత్సర సందర్భంగా వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా అందించే పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ మన సీఎం జగనన్న చెప్పినట్టు పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో మీకు అందివ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రజలందరూ కూడా వారి యొక్క కృతజ్ఞతలు ఓట్ల రూపంలో వేసి వైఎస్ఆర్సిపిని ఆకండ మెజార్టీతో గెలిపించాలని కోరారు, జెడ్పిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రెడ్డప్ప జడ్పిటిసి శ్రీనివాసులు ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి వైసీపీలు సరస్వతి రమేష్ పట్టాభి స్టేట్ డైరెక్టర్లు కృష్ణమూర్తి పెద్దన్న ఛంగప్ప సుకుమార్ సుబ్బరాజులు సర్పంచులు ఏవి జయరాం రామకృష్ణారెడ్డి వెంకట్రాంరెడ్డి ఎంపీటీసీలు రవికుమార్ మండల నాయకులు మండల వైయస్సార్ పార్టీ నాయకులు ఎంపీడీవో ఏమమాలని ఈవోపీఆర్డి ఈశ్వర్ జూనియర్ అసిస్టెంట్ నంజుండరావు మండలంలోని కార్యదర్శులు

## ఇచ్చిన హామీ నెరవేరుస్తూ.. వృద్ధాప్య పెన్షన్

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**



మండలం లోని చారాల గ్రామపంచాయతీ లో సచివాలయ కన్వీనర్ వరదన గోవిందయ్య చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి నెలా రూ. 2 వేల కోట్ల ఖర్చుతో 66.34 లక్షల మందికి గడప వద్దకే పెన్షన్లు మన ప్రభుత్వం చేస్తుందని,గతంలో పింఛన్ రావాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేది. నేడు లంచాలు, వివక్ష లేకుండా పెన్షన్లు ఇస్తున్నామని, చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు భాగస్వామి కాబట్టే అయన్ను ప్రశ్నించరు.రాబోయే రోజుల్లో ఇంకా కుట్రలు, పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేస్తారు. వీటిపై మీరందరూ అప్రమత్తంగా ఉండాలి""ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3 వేలకు మన జగనన్న పెంచారని. నూతన సంవత్సరం అంటే తేదీ మారడం కాదు పేదలు, వృద్దుల జీవితాలు మారాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ విజయకుమారి,వార్డు మెంబర్ ఉత్తరాది మురళీ ప్రసాద్,వాలంటీర్ చైతన్య ,పుష్ప,రెడ్డి శేఖర్,నాగమణి,లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఈవీఎంల పై అవగాహన అవసరం

## - డి ఆర్ ఓ రాజశేఖర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**
ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమ్‌లకు సంబంధించి 22న పబ్లికేషన్ ఉంటుందని, రానున్న ఎన్నికలకు సంబంధించి పోలింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతోందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ అన్నారు. బుధవారం డి ఆర్ ఓ ఛాంబర్ వద్ద రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుం దని దానికి సంబంధించి 22న పబ్లికేషన్ ఉంటుందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు మార్పులు చేర్పుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అది ప్రాముఖ్యమైనదని ఓటు విలువ తెలియజేసి పోలింగ్ శాతం పెంచేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారని 25న ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నుంచి అట్లూరి శ్రీనివాసులు, ఆప్ పార్టీ నుంచి లోకేష్, కాంగ్రెస్ నుంచి పరదేశి సూపర్డెంట్ బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

### జి జే యం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేల్ మరువత్తూర్ ఓంశక్తి యాత్రకు ఉచిత బస్సులు ఏర్పాటు



మేల్ మరువత్తూర్ బస్సు యాత్రను జండా ఊపి ప్రారంభిస్తున్న జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ చెన్నకేశవ నాయుడు.

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**
చిత్తూరు నియోజవర్గం చిత్తూరు కార్పొరేషన్ పరిధి లోని 14వ డివిజన్ తిమ్మసానిపల్లి పంచాయతీలో ఓంశక్తి భక్తుల ఆహ్వానం మేరకు బుదవారం రాత్రి ఓంశక్తి పూజలకు, అన్నధానం కార్యక్రమాలకు హాజరైన జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మెన్ గురజాల జగన్ మోహన్ తండ్రి జి జే యం సంస్థ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులు నాయుడు ఈ కార్యక్రమం లో భాగంగా మెల్ మరువత్తూరు యాత్రకు జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడిపాల మండలంలోని వెప్పాలమాను చేను గ్రామంలో ఓంశక్తి భక్తులకు ఏర్పాటు చేసిన రెండు ఉచిత బస్సులకు ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఉచిత చీరలు మేల్ మరువత్తూరు యాత్రకు వెళ్లి రావడానికి ఉచిత బస్సులను ఏర్పాటు చేసిన సంస్థ చైర్మన్ గురజాల జగన్ మోహన్ కు భక్తులు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన భూమికి భద్రత కల్పిస్తాం

## - త్వరలో భవన నిర్మాణానికి పూనుకుంటాం

## - అంబేద్కర్ భవన స్థల ఆక్రమణలను తొలగిస్తాం

## - ఎమ్మెల్యే హామీతో నిరసన దీక్ష విరమించిన:దళిత ఐక్య కార్యచరణ సమితి

**వి.కోట, మేజర్‌న్యూస్:**
చిత్తూరు జిల్లా వి. కోట మండలంలో అంబేద్కర్ భవన నిర్మాణ సాధనకై దళిత ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం రెండు రోజులుగా కొనసాగుతోంది రెండో రోజు దీక్షా శిబిరాన్ని పలమనేరు శాసనసభ్యులు డాక్టర్ గౌడ సందర్శించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు అంబేద్కర్ భవన నిర్మాణ భూమి ఆక్రమణకు గురవుతుందని అక్రమార్కుల నుండి భూమిని రక్షించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు ఆరేళ్లుగా అంబేద్కర్ భవన పనులు చేపట్టకపోవడం దళితులపై వివక్షగా భావించాల్సిన పరిస్థితి ఉందని నిలదించారు అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు భవన నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు దీంతో దళిత ఐక్యత చరణ సమితి నేతలు నిరాహార దీక్షను విరమించారు మూడు నెలల తర్వాత హామీ నెరవేరకపోతే మరో మారు ఉద్యమానికి సిద్ధమవుతామని తెలిపారు ఈ రిలే నిరాహారదీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనాయత్, అన్నదాన సేవా సంఘం వేణు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాస్ గణపతి, విశ్వనాథ్, వినోద్, సురేంద్రబాబు సుబ్రహ్మణ్యం,సంపంగి, శంకరప్ప, రఘు, శంకర్రావు, చంద్రశేఖర్, గోపి కృష్ణమూర్తి, బాబు, సంపంగి, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీతోనే ప్రగతి సమావేశం



మంగళగిరిలో జరిగిన టీడీపీ సర్పంచ్‌ల సమావేశానికి హాజరైన చిత్తూరు టీడీపీ నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**
పంచాయతీతోనే ప్రగతి సమావేశమని బుధవారం మంగళగిరిలో సర్పంచ్‌లకు జరిగిన సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు రూరల్ మండల నా యకులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా చిత్తూరు నియోజక వర్గరూరల్ మండలంలోని మాజీ సర్పంచ్ పంచాయతీతోనే ప్రగతి ఆంధ్రప్రదేశ్, పంచాయతి రాజ్ ఛాంబర్ సమర శంకారావం అమరావతిలో సర్పంచ్‌ల 16 సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందుకు మాజీ ముఖ్య మంత్రి. చంద్రబాబునాయుడు. పంచాయతి నిధులు, విధులు గురించి, గత ప్రభుత్వంలో చేసినా పనులకు బిల్లులు ఇవ్వడం లేదని అన్నారు. పంచాయతి సర్పంచ్‌లు పూర్తిగా కుంటు పడిందన్నారు. పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకొందని తెలిపారు. ఈకార్యక్రమంలో చిత్తూరు రూరల్ మండల నాయకులు కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, రూరల్ మండల అధ్యక్షులు శశికర్‌బాబు, కందస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు వైసిపి టికెట్ ఇప్పించండి

## - మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డికి చిత్తూరు నగరం కోడిగుట్ట వెంకటేష్ వినతి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి సిఫార్సు చేయించి తనకు పూతలపట్టు శాసనసభ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించాలని చిత్తూరు నగరం కోడిగుట్టకు చెందిన వెంకటేష్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం మధ్యాహ్నం తిరుపతి నగరం లోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజుతో కలిసి మంత్రి పెద్దిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మంత్రితో మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన తాను 1989 నుంచి 2011 వ సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీకి, తదనంతరం ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిస్వార్థంగా సేవలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చిత్తూరు నగర పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పనిచేస్తూ దళితుల ఓట్లను కాంగ్రెస్ పార్టీకి పోల్ అయ్యేలా పనిచేసిన అపార అనుభవం ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మాల సామాజిక వర్గానికి మాత్రమే ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తున్నారని ... ఈ దఫా ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం కోటా కింద తనకు పూతలపట్టు అసెంబ్లీ వైఎస్ఆర్సిపి టికెట్ ను ఇప్పిస్తే తప్పక గెలిచి చూపుతానని వెంకటేష్ మంత్రికి తెలియజేశారు. కాగా మంత్రిని కలిసిన వారిలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదరాజులు మాదిగ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా బుధవారం సాయంత్రం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని విజయవాడలోని ఆయన గెస్ట్ హౌస్ లో కలిసిన వెంకటేష్, దాసరి సువర్ణరాజు తదితరులు పూతలపట్టు వైఎస్ఆర్సిపి టికెట్ విషయంగా చర్చించారు. సుదీర్ఘకాలంగా మాల సామాజిక వర్గానికి చెందిన తమ సోదరుల గెలుపు కోసం మాదిగలందరూ ఐక్యంగా పనిచేశారని, మాదిగ సామాజిక వర్గానికి చెందిన తనకు టికెట్ కేటాయిస్తే తన సోదరులైన మాల సామాజిక వర్గం తప్పక సహకరించాలని ఆయన కోరారు.



రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ గనుల శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎంపీ మిథున్ రెడ్డి ని కలిసిన కొడిగుట్ట వెంకటేష్

# సీడాప్ అద్వర్యంలో శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు

## -డిఆర్‌డీఏపీడితులసి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**
సొసైటి ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజెస్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ వారు బీ.ఎస్సీ నర్సింగ్ పూర్తి చేసినటువంటి గ్రామీణ సేపథ్యం గల యువతీ యువకులకు జర్మనీ దేశం నందు ఉపాధి అవకాశాలు కల్పించాలసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ సీడాప్ అధ్వర్యంలో విజయవాడ నందు నడపబడుతున్న స్కిల్ కాలేజీ నందు వయస్సు 19 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండి బీ.ఎస్సి నర్సింగ్ పూర్తి చేసి అర్హత ఆసక్తి కలిగిన యువతీ, యువకుల నుండి అడ్మిషన్ల కొరకు అప్లికేషన్లు కోరుతున్నట్లు, సీడాప్ ద్వారా అందజేయబడుతున్నఈ శిక్షణ వ్యవధి 4 నెలలు ఉంటుంది. శిక్షణ సమయంలో కోర్స్ కొరకు ఎంపిక కాబడిన అభ్యర్థులకు పూర్తి ఉచిత భోజనం వసతి సదుపాయం కల్పించబడుతుందని,శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత జర్మన్ భాష తరగతులను నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తికర గల అభ్యర్థులు వారి విద్యార్థత సర్టిపికెట్టు ఇతర సంబంధిత డాక్యుమెంట్లను తీసుకొని ఈనెల 4 5వ తేదీలలో చిత్తూరు లోని టిటిడిసి శిక్షణా కేంద్రంలో జరిగేటువంటి స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలని, జిల్లా గ్రామీణాభివృద్ది సంస్థ, పథక సంచాలకులు తులసి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాలకొరకు పి.ఈశ్వర 9390504650 బి.సుదర్శన్ రాజు, 90504626 నెంబర్లను సంప్రదించవలెనని తెలిపారు.

## క్షత్రియుల అభివృద్ధికి కృషి చేస్తాం

### రుద్రరాజు శ్రీదేవి




తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్: క్షత్రియ కుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజు క్షత్రియ రాజుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి స్పష్టం చేశారు. శ్రీవారి పాదాల చెంత క్షత్రియ కుల అభివృద్ధి కోసం రాయలసీమ రాజుల రాజకీయ ఐక్యవేదిక వ్యవస్థాపకులు సుకుమార్ నేతృత్వంలో ఏడుగురు మహిళా సభ్యుల తో నూతన కమిటీని బుధవారం ఎంపిక చేశారు. రానున్న రోజుల్లో క్షత్రియకుల అభివృద్ధికి ఎంతో ముందు చూపుతో కార్యచరణలను రూపొందిస్తున్నామన్నారు.రాజు క్షత్రియ రాజుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలుగా తిరుపతికి చెందిన రుద్రరా జు శ్రీదేవి, కన్వీనర్ గా వడమాలపేట మండలం ఏఎం పురంకు చెందిన టిడిపి మహిళానేత గుంట మడుగు వసంత, కో- కన్వీనర్ గా మంగళం తిరుమలనగర్ కు చెందిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గుండ్రాజు లక్ష్మీదేవి, సభ్యులుగా మహారాజపురం కు చెందిన విహెచ్ పి మహిళా నాయకురాలు దాసరిరాజు మురలమ్మ, బాలయ్య పల్లి మండలం ఎన్ సీ కండ్రిగకు చెందిన బిజెపి నాయకురాలు దొమ్మరాజు ప్రశాంతి, రైల్వే కోడూరుకు చెందిన కాంగ్రెస్ నాయకురాలు హస్తిలక్ష్మీదేవి, వెంకటగిరి కి చెందిన దాసరాజు సుజాత లను ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. క్షత్రియ మహిళల ఆధ్వర్యంలో భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు.

## క్షత్రియ రాణుల ఐక్య వేదిక ఏర్పాటు

### అధ్యక్షురాలుగా రుద్రరాజు శ్రీదేవి

### కన్వీనర్ గా గుంటమడుగు వసంత

తిరుపతి, మేజర్ న్యూస్ : ఏడుకొండల స్వామి పాదాల చెంత ఏడుగురు మహిళ సభ్యులతో "రాజు క్షత్రియ రాణుల ఐక్యవేదిక"ను రాయలసీమ రాజుల రాజకీయ చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుండ్రాజు సుకుమార్ రాజు ఏర్పాటు చేశారు వివిధ పార్టీలకు చెందిన మహిళ క్షత్రియ సోదరీమణులతో ఏర్పాటైన ఈ ఐక్యవేదిక ద్వారా క్షత్రియుల అభివృద్ధికి కార్యాచరణను రూపొందించనున్నారు. అధ్యక్షురాలుగా తిరుపతికి చెందిన వైకాపా మహిళా నేత రుద్రరా జు శ్రీదేవి, కన్వీనర్ గా వడమాల పేట మండలం ఏఎం పురము కు చెందిన టిడిపి మహిళ నేత గుంట మడుగు వసంత, కో- కన్వీనర్ గా మంగళం తిరుమల నగర్ కు చెందిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గుండ్రాజు లక్ష్మీదేవి, సభ్యులుగా మహారాజ పురం కు చెందిన విశ్వహిందూ పరిషత్ మహిళా నాయకురాలు దాసరిరాజు మురలమ్మ, బాలయ్య పల్లి మండలం ఎన్ సీ కండ్రిగకు చెందిన బిజెపి నాయకురాలు దొమ్మరాజు ప్రశాంతి, రైల్వే కోడూరు కు చెందిన కాంగ్రెస్ నాయకురాలు హస్తి లక్ష్మీదేవి, వెంకటగిరి కి చెందినదాసరాజు సుజాత లను ఏకగ్రీవంగా నియ మించినట్లు ఆయన వివరించారు. ఈ క్షత్రియ మహిళా మణుల ఆధ్వర్యంలో భవిష్యత్తులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే



తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రముఖ సంఘసంస్కర్తలలో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయిని, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించి చదువుల తల్లిగా సావిత్రిబాయి పూలే నిలిచారని బీసీ సంఘర్షణ సమితి నేతలు కొనియాడారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఆధునిక భారత చరిత్రలో సావిత్రిబాయి పూలే ఎన్ని తరాలు మారినా గుర్తుండిపోయే ఒక ద్రువతార అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యుడు సిద్దవటం యానాదయ్య, బీసీ సంఘర్షణ సమితి గౌరవాధ్యక్షుడు బసగాని లక్ష్మయ్య, అధ్యక్షుడు అక్కినపల్లి లక్ష్మయ్య, కో ఆర్డినేటర్ అశోక్ సామ్రాట్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాకం ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కేశవులు, సభ్యులు రమణ, సురేష్ బాబు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు తీర్థకట్టు వీధిలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలల్లోని ప్రధాన ఉపాధ్యాయురాలు పుష్పలత, సునీతాలను దుశాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని భావించిన మహాత్మ జ్యోతిరావు పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించారని గుర్తు చేశారు. ఆమె చదువును అభ్యసించి సాటి మహిళలకు విద్యను నేర్పించాలని పేర్కొన్నారు..ఆ విధంగా ఆమె దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు అయిందని వివరించారు. నేడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాటిబండ మురళి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, దీపక్ యాదవ్, రాయలసీమ రంగస్థలి వ్యవస్థాపక కార్యదర్శి కేవేన్ రాజ పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి



తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్: మద్యం మత్తులో నీటి సంపులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం తిరుపతిలో చోటుచేసుకుంది. అలిపిరి పోలీసుల కథనం మేరకు కాకినాడ జిల్లా పెద్దాపురంకు చెందిన సత్యనారాయణ కాటన్ మిల్ సమీపంలోని చైతన్యపురంలో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా వెల్డింగ్ షాపులో పనిచేస్తూ జీవనం సాగించే ఇతను. మంగళవారం ఫుల్లుగా మద్యం సేవించి, ఆటోనగర్ లోని అంకాలమ్మ గుడి సమీపంలో ఉన్న నీటి సంపులో ప్రమాదవశాత్తు పడటంతో ఊపిరాడక చనిపోయాడు. స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల పక్షపాతి జగనన్న

## టీటీడీ చైర్మన్ భూమన




తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్

రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి వారందరికీ సంక్షేమాన్ని అందిస్తు వారికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. జీవకోన అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం జరిగిన జగనన్న పెన్షన్ వారోత్సవాల సభలో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి అందరికీ మూడువేల రూపాయల పెన్షన్ ఇస్తున్న జగనన్న వెంటే మనమంతా నడవాలని పిలుపునిచ్చారు.పేదల కన్నీళ్లు తుడిచి నేనున్నానని భరోసా కల్పించిన వ్యక్తి జగనన్నే అని, సంక్షేమ పథకాల కింద మూడు లక్షల 30 వేల కోట్ల రూపాయలు నేరుగా పేదల ఖాతాల్లో వేసింది జగనన్న ప్రభుత్వమేనన్నారు. పెత్తందార్ల మీద పన్నుల కింద వేసిన డబ్బులన్నీ పేదవాళ్ల పరం చేస్తున్న వ్యక్తి జగనన్నే అని తెలియజేశారు. చంద్రబాబు పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని, మళ్లీ అధికారం కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంతా కట్టగట్టుకుని వస్తున్నారు, తస్మాత్ జాగ్రత్త వాళ్లకు ఓట్లు వేస్తే మీరు ఓడిపోయినట్లేనని ప్రజలకు సూచించారు. ఎన్నికల్లో గెలవడం కోసమే చంద్రబాబు కుట్రలతో పథకాలు వేస్తారని, ప్రజల గుండెల్లో నిలవడానికి మన జగనన్న పథకాలు ఇస్తారన్నారు. ఒక్క మీ ప్రాంతంలోనే జగనన్న ఆరున్నర వేలమందికి జగనన్న ఇళ్ల పట్టాలు ఇచ్చాడని, ఆరు పట్టాలు కూడా చంద్రబాబు ఇవ్వలేదన్నారు. తిరుపతి పట్టణానికి 1,700 కోట్ల రూపాయలు ఖర్చు జగనన్న ఖర్చు చేసాడని, తన పరిపాలనలో రాష్ట్రమంతా 170 కోట్లు కూడా చంద్రబాబు ఖర్చు చేయలేదన్నారు. జగనన్న చొరవ వల్లే ఓ వైపు సంక్షేమం, మరో వైపు తిరుపతి అభివృద్ధి సాధ్యం అవుతున్నదని, తిరుపతిలో ఎటు చూసినా దర్శనమిస్తున్న బంగారు మార్గాలు, 22 మాస్టర్ ప్లాన్ రోడ్లను వేసి నూతన తిరుపతిని తయారు చేసుకున్నామని, ఇంకా మరిన్ని రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ లు వస్తాయని భూమన తెలిపారు. రాష్ట్రానికీ, దేశానికే తిరుపతి ఓ ఆదర్శ నగరంగా రూపొందిందన్నారు. టీటీడీలో ఏడున్నర వేల మంది ఉద్యోగస్తులకి ఇళ్ల పట్టాలు ఇప్పించడం జరిగిందని, పారిశుద్య కార్మికులకు జీతం 6 వేల రూపాయలు పెంచామని, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతి సంవత్సరం మూడు శాతం చొప్పున జీతాలు పెంచడం జరిగిందని, లడ్డూ తయారు చేస్తున్న 600 మంది వైష్ణవ బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి పది వేల రూపాయల జీతం పెంచామని, 70 ఏళ్ల కాలంగా ఇబ్బంది నిషేదానికి గురైన స్థలాలపై నిషేధాన్ని ఎత్తేసిన ఘనత జగనన్నదేనని, కుల, మత, పార్టీలకు అతీతంగా అందరికీ మంచి చేస్తున్న జగనన్నకు మద్దత్తుగా నిలవాలని భూమన కరుణాకర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు అన్నా సంధ్యా యాదవ్, కోటేశ్వరమ్మ, ఆధం రాధాకృష్ణ రెడ్డి, బోకం అనీల్ కుమార్, శేఖర్ రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి, దూది కుమారి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తలారీ రాజేంద్ర, సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ మునిరామిరెడ్డి, దేవదానం, బాలిశెట్టి కిశోర్, గోపాల్ రెడ్డి, రఫి, శేఖర్ పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కాంగ్రెస్తోనే సాధ్యం




తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్: దేశంలో పెను మార్పులు వస్తున్నాయని దాని పర్యవసానమే కాంగ్రెస్ విజయకేతనంతో విజయం సాధిస్తూ. రేపు ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఏపీకి స్పెషల్ స్టేటస్ ఇవ్వగల సత్తా ఉండే కాంగ్రెస్ పాలన రానున్నదని మాజీ కాంగ్రెస్ మంత్రి చింతామోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో బుధవారం మీడియా ముందు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, పూతలపట్టు ప్రభాకర్, తేజోవతి, శోభ, వెంకటేష్ తదితరులతో కలిసి చింతామోహన్ మాట్లాడుతూ టీటీడీ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక రెండవ సత్రం ఇప్పటివరకు నిరాశ్రయులకు నీడనిస్తున్నదన్నారు. దానిని కూలదోసి భారీ గా టిటిడీ వ్యయంతో భవనాన్ని నిర్మించే ప్రయత్నం చేస్తున్నారని. ఇలాంటి కుంభకోణాల ద్వారా ప్రతినిధులు లబ్ది పొందుతున్నా రన్నారు. షర్మిల కాంగ్రెస్‌లో రావడం శుభ పరిణామమేనని కానీ ఆమె అన్న జగనన్నలా వ్యవహరిస్తేనే ఇబ్బందన్నారు. తనతోపాటు వైయస్సార్,నారా చంద్రబాబు నాయుడులు కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని ఎప్పటికీ కాంగ్రెస్ దేశ పాలనలో ప్రముఖ స్థానం పోషిస్తుందని కొనియాడారు. దేశంలో రాజకీయ చరిత్ర కలిగిన కొంతమంది ప్రముఖులంతా తమ కాంగ్రెస్ నుంచి వెళ్లిన వారేనని వారంతా తిరిగి తమ కాంగ్రెస్ గూటికి. రానున్నారని జోష్యం చెప్పారు.

## అంగన్వాడీలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే-టిడిపి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అంగన్వాడీలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాని దేనని టిడిపి రాష్ట్ర సాంస్కృతి విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీల కు ఇచ్చిన వాగ్దానాలను ఎందుకు నెరవేర్చలేకపోతు న్నారని ఆయన అన్నారు. గత 20 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరసన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి అంగన్వాడీలను ఆదుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుల అభివృద్ధి చెందుతుందని బూత్ కన్వీనర్ గురువర్మ అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు మన్ నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసి సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలు.ఆడబిడ్డ నిధిలి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు. తల్లికి వందనంలి పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారు.దీపంలి పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణలి సౌకర్యం.ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటిలి సరఫరా అన్నదాతలి పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయంయువగళంలి నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు బీసీలకు రక్షణ చట్టం పూర్ టు రిచ్‌లి లిపథకం గురించి ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్వీనర్ సందాని, మండల డాటా అనాలసిస్ట్ కిషోర్, హరి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 22 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న 23వ రోజు చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు లోకి తీసుకున్నారు. సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఆ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం వెదురు కుప్పం ఎస్ ఆర్ పురం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆమ్మపల్లి సచివాలయంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామం నందు మరియు కె .పి. అగ్రహారం నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసి సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తున్నటువంటి వివిధ పథకాల గురించి మరియు వాటి లబ్ధిదారుల వివరాలను . సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాల వాళ్లకు కుల, మత, లింగ, వర్ణ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ లబ్ధి పొందే విధంగా ఈ పథకాలను అమలుపరచడం జరిగిందని తద్వారా తమ తమ రంగాలలో వీరు ఆర్థిక స్థిరత్వంతో పాటు సమగ్ర అభివృద్ధికి దారి తీసిన పరిణామాలను గురించి వివరించడం జరిగింది. సమాజంలో ఉన్న అత్తడుగు భాగంలో ఉన్న ఆఖరి వ్యక్తి వరకు ఈ పథకాల ద్వారా తమ సేవలను అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా ఈ ఇలాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సమగ్ర అభివృద్ధికి పాటుపడే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇస్తున్నటువంటి నిధులు మరియు రాయితీల గురించి ప్రత్యేకంగా తెలియజేయడం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని సమాజంలో ఆర్థికంగా ఎదిగి సర్వతో ముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మార్కెటింగ్ కమిటీ కో కన్వీనర్ నడింపల్లి యువరాజు, బిజెపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రాజు, మునిరత్నం రెడ్డి, కుమార్ రాజు, హరి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారులైన ఎంపీడీవో మోహన మురళి, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, సచివాలయ సిబ్బంది వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తొలితరం మహిళా విద్యా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మహిళల విద్యకోసం తొలుతఉద్యమాలు చేసిన సావిత్రిబాయి పూలే ప్రతి మహిళకు ఆదర్శమని డి.ఎం.పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు పేర్కొన్నారు.బుధవారం పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి మరియు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది.తొలి తరంలో మహిళా విద్యా ,సాధికారత కొరకు సావిత్రి బై పూలే చేసిన కృషిని, ఎదుర్కొన్న సవాళ్ళను విద్యార్థులకు వివరించారు.విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థాయిని చేరుకుంటున్న ఆనాటి మహిళామణుల పోరాటాలకు ప్రతిఫలమని సీనియర్ ఉపాధ్యాయినులు హరిత,సరస్వతి,మాలతి ఉద్బోధించారు.పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు హరిత , సరస్వతి, మాలతి, సుమతి లను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రమణ్యం రెడ్డి,వెంకటరమణయ్య,ఢిల్లీ బాబు, చిన్నయ్య చెట్టి, రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు, రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే హజరత్ సయ్యద్ షా సర్దార్ ఆవు లియా జలాలి వారి గంధోత్సవం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న హజరత్ సయ్యద్ షా సర్దార్ ఆవు లియా జలాలి గురువారం రాత్రి దర్గా వద్ద గందోత్సవం మరియు ఊరేగింపు, శుక్రవారం రాత్రి గొప్ప ఆట కచేరి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. కర్ణాటకకు చెందిన తాసిఫ్ ఖాదిరి వారి బృందం, ఆర్షియా నాజ్ వారిచే గొప్ప కావాలి పాట కచేరి జరుగుతుందని హిందూ ముస్లిం సోదరులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. దర్గా చుట్టు విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు.

## చౌడేపల్లి మండల ఉపాధ్యాయుల సంఘీభావం



**చౌడేపల్లి (మేజర్ న్యూస్)** చిత్తూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు సమగ్ర శిక్ష లో పనిచేయుచున్న అన్ని కేటగిరీలు గత 15 రోజులుగా సమ్మెలో ఉన్న ఉద్యోగస్తులకు చౌడేపల్లి మండలం యుటిఎఫ్ శాఖ బృందం వారు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి చేరి సంఘీభావం తెలియజేయడం జరిగింది . ఈ సంఘీభావం నైతికంగా మరియు ఆర్థికంగా తెలియజేయడంతో పాటు యస్.యస్.ఎ జే.ఏ.సి వారికి %=o%.5116/-రూపాయలు మరియు చౌడేపల్లి మండల విద్యాశాఖ సమగ్ర శిక్ష సిబ్బందికి 10000/- నరవాణా బత్యం నిమిత్త సహాయం చేయడం జరిగింది. అంతేకాకుండా మీ యొక్క ఉద్యమం ఎన్ని రోజులు జరిగినా మా వంతు నైతికంగా, ఆర్థికంగా సహాయ సహకారాలు కచ్చితం గా అందజేస్తాం అని సభాముఖంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ చిత్తూరు జిల్లా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి మరియు చౌడేపల్లి మండల మాజీ అధ్యక్షులు సహదేవయ్య , ప్రధాన కార్యదర్శి వెంకటరమణ మండల యూటీఎఫ్ బృందం హాజరు కావడం జరిగింది.

## వేణుగోపాల్ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో కార్వేనగరం చెందిన గిరిబాబు వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి




**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సీ.ఎన్.లత తెలిపారు. బ ధవారం కళాశాలలో వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త, రచయిత్రి, భార తదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయిపూలే జయంతి దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి మాట్లాడుతూ మహిళలు బయటకు రాని రోజుల్లో సావిత్రిబాయి పూలే మహిళ లోకంలో చైతన్యం నింపడానికి ఉపాధ్యాయురాలుగా మారి విద్యభోధన చేయడం సాహసించ విషయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సరిత, లావణ్య, సిబ్బంది అశ్విని, తేజోవతి, అరుణ, లతమ్మ, జేకేసీ మెంటార్ టి.లోకేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతామోహన్



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం టికేయంపేట గ్రామంలో డాక్టర్ చింతామోహన్ మాజీ ఎంపీ ఇంటింటికి వెళ్లి గ్రామ ప్రజలతో ఆప్యాయం గా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమే సరైన మార్గమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ పోటుగారి భాస్కర్, మండల పార్టీ ప్రెసిడెంట్ దినకర ప్రసాద్, నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్ మణికిష్ణ, జిల్లా కార్యదర్శి మారుసానిగోవర్ధన్ రెడ్డి, మహిళా కార్యకర్తలు రాణి యాదవ్, ధనలక్ష్మి, చందు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో రాష్ట్రం అన్ని విధాల అధోగతి పాలు

- మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నాలుగున్నర ఏళ్ల వైకాపాలనలో ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాల అన్ని రంగాలలో అదొగతి పాలైందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మండలంలోని సముద్ర పల్లి పంచాయతీ పరిధిలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సముద్ర పల్లి,నూనెవారి పల్లి, కృష్ణాపురం, ఎస్టీ కాలనీ లలో ఆయన పర్యటన సాగించి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఓటర్లను అభ్యర్థించారు. సముద్ర పల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలోని అన్ని రంగాలను అణగదొక్కే కార్యక్రమానికి పాల్పడ్డరన్నారు. ఈ ప్రభుత్వ హయంలో లబ్ధిపొందిన వారి కంటే ఇబ్బందులు పడుతున్న వారే ఎక్కువ మంది ఉన్నారన్నారు. గత ఎన్నికలలో అధికారంలోనికి వచ్చేందుకు ఇష్టనుసారం హామీలను గుప్పించడంతోనే నేడు అంగన్వాడిల మొదలు అందరూ రోడ్లపైకొచ్చే దుస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, సీనియర్ నాయకులు బాలాజీ నాయుడు, జగదీష్ నాయుడు, మల్లీశ్వర్ రెడ్డి, రామచంద్ర నాయుడు, పెద్దబ్బ, మరియువిజయ్, చలపతి, రాజేష్ తదితరులతో పాటు జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జన్మది జన్మదినాన్ని పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో అక్షర జ్యోతి వెలిగించిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడిచిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. ప్రతి మహిళ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి,వాణి శ్రీ,గంగాధర్, ఆంజప్ప, మాధవన్,రాజేష్ పాల్గొన్నారు.




## సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**పలమనేరు మేజర్ న్యూస్ :** సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు ముందు కెళ్లి నప్పుడే సామాజికాభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కళా మందిరంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం ఈ లెక్క చేయని పూలే దంపతులు ఆదర్శప్రాయులన్నారు. విద్యార్థులలో ఉత్తమ నడ వ డికను అలవరచడంలో తల్లిదండ్రులతో బాటు ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హారతులు పట్టి.. ఆత్మీయత పంచి..!

**- గడప గడపలో సంక్షేమ వెలుగులు - చంద్రగిరిలో భారీ బైక్ ర్యాలీ - చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచిన యువత**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమం.. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలు.. గ్రామంలో జరిగిన అభివృద్ధి వెరసి.. ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాయి. సంక్షేమ జాబితాతో ఇంటి ముందుకు వచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఆత్మీయత అభిమానంతో సాదర స్వాగతం లభిస్తోంది. చంద్రగిరి పట్టణంలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటా చేసిన మేలును గుర్తు చేస్తూ ఇంకా చేయాల్సిన పనులను తెలుసు కుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముందుకు సాగడంతో ప్రతి ఇంటా హారతులు లభించాయి. చంద్రగిరి మండలం చంద్రగిరి పంచాయతీ పరిధిలో గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. గత ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



పట్ల చూపిన ఆదరణకు కట్టుబడి నిరంతరం ప్రజల అవసరాలు తీర్చుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందజేశారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా జనం నుంచి సానుకూలత వ్యక్తమైంది. కరోనా సమయంలో చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయోవృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజా క్షేత్రంలోకి వచ్చినందున అతన్ని అక్కున చేర్చుకుని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జేజేలు పలుకుతూ.. భారీ బైక్ ర్యాలీ :** చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారికంగా ప్రకటించండంతో యువత జేజేలు కొడుతూ ఆయన నాయకత్వాన్ని బలపరిచారు. నాగాలమ్మ కూడలి నుంచి దాసరి వీధి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి బైక్ నడుపుతూ ముందు రాగా యువత మొత్తం వెన్నంటి వచ్చారు. పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు. చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బైక్ ర్యాలీ పార్టీ క్యాడర్ లో కొత్త ఉత్సాహాన్ని తీసుకు వచ్చింది.

## బాలికల సంరక్షణపై వ్యాసరచన పోటీలు






**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** బాలికల సంరక్షణపై మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించినట్లు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలను సంరక్షించాలని ప్రభుత్వం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్.ఆల్ఫియా మొదటి స్థానంలో నిలిచారు. వకృత్వ పోటీలలో రొంపిచెర్ల ఏపీ మోడల్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న ఈ.భరత్ కుమార్ మొదటి స్థానంలో గెలుపొందారు. డ్రాయింగ్ పోటీలలో రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎమ్.సుహాన మొదటి స్థానంలో నిలిచింది. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు మండల విద్యా శాఖా అధికారులు ఇందిరా, శ్రీనివాసులు, విద్యార్థులు అభినందించారు. త్వరలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. అలాగే మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారికి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు ఆవరణలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సావిత్రి బాయి పోలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బంగారు నారాయణ స్వామి మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్తగా సావిత్రి బాయి పూలే మహిళా అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి, బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, సతీసహగమనం వంటి సాంఘిక దురాచారాలు రూపుమాపడంలో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. దీనికి గాను సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ రఘునాథ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జి. నూరేషా, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు మునికృష్ణమాచారి, పి.చంద్రశేఖర్ ఆచారి, ఫోటోగ్రాఫర్ మల్లేపల్లి వెంకటేష్, మోడల్ స్కూల్ ఛైర్మెన్ మీనాక్షి, అరుణ, సీనియర్ సిటిజన్స్ ఆర్.రాజన్న, ఎ.వెంకట స్వామి, యువకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## పండుగ వాతావరణం లో పింఛన్లు పంపిణీ

**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :** మండల కేంద్రమైన చౌడేపల్లి మండల పరిపాలన సముదాయంలో వైయస్సార్ పెంచిన కానుక పెంచిన రూ 3వేలు పథకాన్ని పండుగ వాతావరణం లో పంపిణీ చేశారు ఈ సందర్భంగా జెడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి మండల వైకాపా అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు ప్రసంగిస్తూ కులమత వర్గ పార్టీలకతీతంగా లంచాలు వివక్షకు తావు లేకుండా అర్హులందరికీ పింఛన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా వారికి వారి కార్యకర్తలకు మాత్రమే పింఛన్లు దక్కేవని అయితే ప్రస్తుతం పేదరికం అర్హత ఆధారంగా పింఛన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 40 ఏళ్ల అభివృద్ధిని నాలుగేళ్లలో ప్రజలు చూశారని వారు అన్నారు ఆదరించే ప్రభుత్వానికి చేయూతనివ్వాలని మరల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాజంపేట చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి మంజునాథ్ మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ సింగిల్ విండో ఆసుపత్రి కమిటీల చైర్మన్లు రవిచంద్రారెడ్డి కె కళ్యాణ్ భరత్ ఎంపీడీవో సుధాకర్ సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ కృష్ణారెడ్డి ఎంపీటీసీలు రూపా రేఖ తొండ శ్రీరాములు,వై.కా.పా యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య,సోషియల్ మీడియా కో–ఆర్డినేటర్ జయచంద్ర, మండలంలోని సర్పంచులు ఎంపిటిసి సభ్యులు మండలంలోని పింఛన్దారులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవరాయ విగ్రహ ఆవిష్కణ పోస్టర్ విడుదల



**పలమనేరు మేజర్ న్యూస్ :** పుంగనూరు లో ఈ నెల 7 వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా తెలుగుజాతి ఖ్యాతిని, కీర్తిని కొనియాడిన గొప్ప యోధులు, విజయనగర సామ్రాజ్యదీశ్వరుడు, తులాల వంశ ఆణిముత్యం, ఆంధ్ర భోజుడు, సాహితీ సమరాంగ సార్వభౌముడు అయిన శ్రీ కృష్ణ దేవరాయలు వారి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ ఆవిష్కరణ మహొత్సవ వేడుకకు కార్యక్రమం చేయు సంధర్భంగా పట్టణంలో ని బలిజ సంఘం నాయకులు బుధవారం వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... జిల్లాలోని బలిజ సోదర సోదరీమణులు సకుటుంబ సపరివార సమేతంగా అధిక సంఖ్యలో తరలి వచ్చి కనుల పండువగా జరుగు శ్రీకృష్ణ దేవరాయలు కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహొత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గజేంద్ర ,పలమనేరు బలిజ సంఘం అధ్యక్షులు పిజేసి బాబు, కార్యదర్శి కిరణ్ కుమార్, డి సిసి సుధాకర్,నరేష్ కుమార్ , కోటి , పూల చైతన్య కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ముత్యాల చీర కవచం విరాళం

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

దక్షిణ కైలాసమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి హైదరాబాద్ వాస్తవ్యులు రవి గాయత్రీ వాళ్ళ పాప పేరు పైన పూజా అమ్మవారికి ముత్యాలతో పొదిగిన చీర, కిరీటం కవచం, వడ్డానం, హస్తం, పాదాలు, సుమారు 25 లక్షలతో తయారు చేయించి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంనకు అందజేశారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి హైదరాబాద్ వాస్తవ్యులు రవి స్వామి అమ్మవారు దర్శనార్థక వచ్చినప్పుడు ధర్మకర్త మండల అధ్యక్షులు వారినీ అమ్మవారికి బంగారు చీర కిరీటం అందుబాటులో ఉందని తెలియజేశారు అదేవిధంగా అమ్మవారికి ముత్యాలతో పొదిగిన చీర, కవచం, కావాలని కోరారు. దాతలు వెంటనే స్పందిస్తూ అమ్మవారికి ముత్యాల చీరకు తయారు చేపించమని తెలియజేశారు. అదేవిధంగా రవి తయారు చేపించి దేవస్థానానికి అందజేసినారు. రవి వాళ్ళ కుటుంబ సభ్యులు అమెరికాలో ఉన్నాడు దాని వల్ల వాళ్లు స్వయంగా రాకపోయినా దేవస్థానానికి అందజేయడం జరిగింది. వాళ్లు అమెరికా నుంచి సంక్రాంతి తర్వాత వచ్చిన తర్వాత శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ముత్యాలతో పొదిగిన చీర, కిరీటం, కవచం,పాదము, హస్తము వారి చేతులు మీదుగా అమ్మవారికి అందజేస్తామని తెలిపారు. కోరిన వెంటనే రవి అమ్మవారికి ముత్యాలతో పొదిగిన చీర, కిరీటం దేవస్థానానికి అందించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులు ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. అనంతరం ముత్యాల చీర సెట్టును అలంకారం మండపంలో ఎస్పీఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో భద్రపరచామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూక రత్నమ్మ, ఏఈ శివ కిషోర్, స్థపతి కుమార్, మీడియా పార్టీ ఇంచార్జి రాజశేఖర్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి ముత్యాల చీర విరాళం ఇస్తున్న దాతలు

## రేపు డయల్ యువర్ ఈవో కార్యక్రమం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

డయల్ యువర్ ఈవో కార్యక్రమం జనవరి 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమా న్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవ చ్చు. ఇందుకు భక్తులు 0877-2263261ను సంప్రదించాలన్నారు.

## సావిత్రి భాయి పూలే జయంతి అన్నదానం


అన్నదానం కార్యక్రమంలో బీసీ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

సంఘసంస్కర్త తొలి మహిళ ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయం తి సందర్భంగా తిరుప తి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహ స్తి మున్సిపల్ ఆఫీస్ దగ్గర అన్నదాన కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ గురుసాయి శ్రీకాళహ స్తి నియోజకవర్గం అధ్యక్షులు, వైవి రమణయ్య ముదిరాజ్, దినేష్ శ్రీకాళహస్తి టౌన్ ప్రెసిడెంట్ రాయలపేట సుబ్రహ్మ ణ్యం ముదిరాజ్ శ్రీకాళహస్తి టౌన్ వైస్ ప్రెసిడెంట్, భాస్కర్ గౌడ్, కోటిరెడ్డి ,శివకృష్ణ, బొజ్జ గోవింద స్వామి ముదిరాజ్, కునాటి ఈశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బొజ్జల బొజ్జల రిషితా రెడ్డి

**- యూనిట్ ఇన్చార్జి నేమాల్లురు బుజ్జి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**


ఇంటింటికి బొజ్జల కార్యక్రమంలో రిషిత రెడ్డి

శ్రీకాళహస్తి పట్టణం 22 వ వార్డు దేవరమిట్టలో భారీ గజ మాలతో బొజ్జల రిషితా రెడ్డిని ఆ ప్రాంత ప్రజలు సన్మానించారు. గోపాలన్న చేసిన అభివృద్ధి తప్పు మాకు ఎవరు ఏమి చేయలేదని తెలిపారు, రాబోయే ఎన్నికలలో దేవర మిట్ట వాసులం అంతా బొజ్జల సుధీర్ రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయిలమ్మ, సరోజమ్మ, పార్వతీ,దుర్గ, మల్లికా, కణకంబరం, సిధియ్య,రవి, శివయ్య, గణేష్, చిన్నా, సుబ్రహ్మణ్యం, పెద్ద సుబ్రహ్మణ్యం,రమణయ్య, రమేష్ ,ఎల్లయ్య ,కళావతి, లక్ష్మి, రెడ్డిరాని తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా సైనికులకు సన్మానం


తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సన్మానిస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజ కవర్గం ఇన్చార్జి బొజ్జ ల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా సైనికు లను శాలువా కప్పి తెలుగుదేశం పార్టీ జెండాను అందించడం జరిగింది. వైఎస్ఆర్ ప్రభుత్వం చేస్తున్న బడుగు బలహీనవర్గాలపై దాడులు అక్రమ కేసులు పెట్టడం, భూకబ్జాలు,ఇసుక దోపిడీ,మైనింగ్ మాఫియా లిక్కర్ స్కాం, కాలేజి విద్యార్థులు గంజాయి భారిన పడడం నిరంతరం షోషల్ ఎత్తి చూపిస్తూ వైయస్సార్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు తిప్పి కొడుతూ తెలుగు దేశం పార్టీ అందిస్తున్న కార్యక్రమాలు ప్రజలు ముందుకూ సోషల్ మీడియాలో తెలుపుతూ నిరంతరం ఎప్పటికప్పుడు పనిచేస్తున్న సైనికులను అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జెండాను పొందిన వారిలో కన్నావరం హరిబాబు, మునిరాజా యాదవ్, సోఇంది ఈశ్వర్ రెడ్డి, జిలానీ భాయ్,అస్మత్ భాయ్,మస్తాన్ భాయ్, గంగి రెడ్డి, బాలాజీ, సురేష్, సుహాసినిని గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలియజేసిన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దగ్గుపాటి పురందేశ్వరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి శేష వస్త్రాలు, ప్రసాదాలు

**- బిజెపి నేత కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

బిజెపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిని విజయవాడలో మర్యాద పూర్వకంగా శ్రీకాళహస్తీశ్వరా స్వామి శేషవస్త్రాలు, ప్రసాదాలను బిజెపి నేత రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గం కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్. అందజేశారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చక్కగా నిర్వహిస్తు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉన్న కోలా ఆనంద్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హుండీ ఆదాయం లెక్కింపు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:**



పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించామని, ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్ బాబు, ఈవో కే.రామచంద్రారెడ్డి తెలిపారు. రూ.5,84,180 (అక్షరాల ఐదు లక్షల యనభై నాలుగు వేల, నూట ఏనభై రూపాయలు) ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## మోదీ పథకాలుకు ఆకర్షితులై బీజేపీలో చేరిన

## రాష్ట్ర సమాజవాది పార్టీ నేత అమ్మపాలెం రమణా రెడ్డి - బిజెపి నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు బెస్త చంద్రప్ప సూచనలుతో రాష్ట్ర సమాజవాది పార్టీ సీనియర్ నాయకుడు అమ్మపాలెం రమణా రెడ్డి రాష్ట్ర కేంద్ర బీజేపీ కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దగ్గుబాటి పురంధేశ్వరి పార్టీ కండువా వేసి కమలం గూటికి ఆయన్ను చేర్చుకున్నారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం అమ్మపాలెం పంచాయతీ నివాసి అమ్మపాలెం రమణా రెడ్డి గతంలో 2009 సార్వత్రిక ఎన్నికల్లో ములాయంసింగ్ యాదవ్ సమాజవాది పార్టీ తరుపున శ్రీకాళహస్తి అసెంబ్లీ ఎం.ఎల్. ఏ. అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలైనారు. తదుపరి సమాజవాది పార్టీ నందు రాష్ట్రంలో క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ, ఇప్పుడు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ అయినా కోలా ఆనంద్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో అమ్మపాలెం రమణా రెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ తీర్థం పుచ్చుకున్న అమ్మపాలెం రమణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గములో పార్టీ అభివృద్ధికి శక్తీ వంచన లేకుండా పనిచేస్తానని బీజేపీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బెస్త చంద్రప్ప, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాలకుడు వైయస్ జగన్

## బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి మండలం చుక్కల నిడిగల్లు గ్రామంలో పెన్షన్ దారులను సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సర్పంచ్ చుక్కల కిరణ్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆదర్శ పాలకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అని తెలిపారు, పెన్షన్లు పెంపు కార్యక్రమానికి విచ్చేసిన వారితో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలు ప్రజలకు పెన్షన్లు పెంపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు, రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కిరణ్

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## అంగన్వాడీ కార్యకర్తలకు బిఆర్ఎస్ మద్దతు

**- న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**ఆర్కాట్ కృష్ణప్రసాద్ డిమాండ్**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



అంగన్వాడీ కార్యకర్తల న్యాయపరమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం అనంత వీధిలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీల కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకు బిఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు రావలసిన న్యాయపరమైన కోరికలు కోసం గత నెలరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను, వాగ్దానాన్ని పక్కన పెట్టి చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ తీరు ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అన్ని రాజకీయపార్టీలు అఖిలపక్షంగా ఏర్పడి ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

## విద్యా తోనే అసమానతలు లేని సమాజం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, ఎన్నో అవమానాలు పడి ఎదురించి అందరికీ విద్యా ద్వారానే సమాజంలో అంతరాలు లేని సమాజాన్ని నిర్మించవచ్చు అని గుర్తించిన గొప్ప చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రో.సుధాకర్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి బుధవారం విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. భగత్ రవి మాట్లాడుతూ సమాజంలో నేటికీ చాలా మంది వివక్షత ఎదురుకుంటూ విద్యాకు దూరం అవుతున్నారన్నారు. చదువు వ్యాపార మయం అవ్వడంతో కొనలేని విద్యార్థులు బడి బయటే ఉన్నారని, సావిత్రి భాయి పూలె వారి కోసం ఆ రోజు స్వార్థం కోసం కాకుండా సమాజంలో అందరికి సమానత్వం కోసం, వివక్షత లేని, మూఢచారాలు లేని శాస్త్రీయ విద్యా కోసం ఎన్నో అవమానాలని ఎదురుకొని, ఎదురించి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి చదువు చెప్పిన తల్లి నిజమైన సరస్వతి దేవి సావిత్రి భాయి పూలె అని కొనియాడారు. ఇలాంటి గొప్ప వారి ఆశయాలు కోసం పరితపించే విధంగా ఆమె బాటలో ఎస్ఎఫ్ఐ నడుస్తూ అందరికీ విద్యా కోసం పోరాడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు నరేంద్ర, కార్యదర్శి వినోద్, మహిళా నాయకురాలు మౌనిక, జిల్లా నాయకులు పవన్, శివ, నాయకులు వీరేష్, వంశీ పాల్గొన్నారు.

### కుప్పం ఘటనపై

## అధిష్టానానికి నివేదిక

**- షోకాజ్ నోటీస్ అంటూ తప్పుడు ప్రచారం**

**- పత్రికా ప్రకటన విడుదల చేసిన జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్ న్యూస్ :**

కుప్పంలో జరిగిన ఘటనపై పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు నివేదిక సమర్పించామన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. ఈ మేరకు బుధవారం ఆయన ఓ పత్రికాప్రకటన విడుదల చేశారు. జనసేన పార్టీ అధిష్టానం తనకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్టు కొందరు పనిగట్టుకొని మరీ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కుప్పంలో ఏం జరిగింది? అన్నదానిపై మూడు అంశాలపై నివేదికను మాత్రమే కేంద్ర కార్యాలయం అడిగిందని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన, టిడిపి పొత్తును జీర్ణించుకోలేక కొందరు పనిగట్టుకొని మరీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. మీడియాలో వార్త రాసే ముందు వివరణ కోరి ఉంటే బాగుండేదని అభిప్రాయ పడ్డారు.

### చేనేత రంగాన్ని

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**ప్రెస్ క్లబ్ లో చేనేత యూనియన్ 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన కమిటీ**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

గత 33 సంవత్సరాలుగా చేనేత వృత్తి ఉపాధి సంక్షేమం చట్టాల అమలు చేనేత హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కార్మికులకు అండగా నిలిచి వారిని ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చేనేత కార్మిక యూనియన్ నాయకులతో కలసి 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చేనేతరంగం అతిపెద్ద రెండవ ఉపాధి రంగా ప్రసిద్ధి చెందిందని రాష్ట్రంలోని 26 జిల్లాలలో 2,79 లక్షల నూలు పట్టు చేనేత మగ్గాలు ఉన్నాయని తెలిపారు. దీని ద్వారా సుమారు పది లక్షల మంది చేనేత కార్మికులు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అందుతుందని, చేనేత కార్మికులు ఎంతో శ్రమతో ఈ రంగాన్ని కాపాడుకుంటూ దేశ వస్త్ర ఉత్పత్తిలో 18% చేనేత రంగం ద్వారానే ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇందులో 10 శాతం ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్న మిగతా వస్త్రాలతో పోలిస్తే చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తూ వినియోగదారులు హుందాతనాన్ని కల్పిస్తున్నాయన్నారు. అలాంటి పరిశ్రమలను ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి కారణంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి తమ పెట్టుబడులో కేవలం 200 కోట్ల రూపాయలు కేటాయించి చేనేత రంగం పట్ల నిర్లక్ష్యం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చేనేత రంగానికి ఉన్న పథకాలాన్ని రద్దుచేసి మన రాష్ట్రంలో వైయస్సార్ నేతన్న నేస్తం పథకం 1 మాత్రమే అమల్లో ఉందని, 2022-23లో 80,546 మంది చేనేత కార్మికులు మాత్రమే వైయస్సార్ నేతన్న పథకం ద్వారా



లబ్ధి పొందారని, మిగిలిన వారికి ఉపాధి లేకపోవడంతో అప్పులు పెరిగి నిరాశతో ఆత్మహత్యలుకు గురవుతున్నారని, రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు పాలకవర్గం లేకపోవడం వల్లనే మరింత సంక్షోభంలో చేనేత రంగం కూలిపోయింది అని తెలిపారు. వీటిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధి, జీవన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారిచే మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు అందుకున్న ఆకుల వాసు, కె.వి కుప్పయ్య శెట్టి, జింక వెంకట్ రమణ, ఎం రామ్మోహన్, ఎం తిరుమలేష్, సి మార్కొండయలను చేనేత కార్మిక యూనియన్ ద్వారా ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి షణ్ముఖ వర్మ, కార్య నిర్వాహక కార్యదర్శి గుత్తా త్యాగరాజు, పివి కృష్ణయ్య, కందల బాలాజీ, జక్కల మునుస్వామి, గుంపు వెంకటేష్, తో పాటు రాష్ట్రంలోని జిల్లాల చేనేత కార్మిక యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### ఆప్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**

ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో వరదయ్యపాలెంలో బుధవారం సావిత్రిభాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ మొరుంపల్లి నందిని,నియోజక వర్గ మహిళా కన్వీనర్ బొప్పన పార్వతి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రి భాయి సామాజికంగా వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు.ఆమె స్ఫూర్తితో మహిళలు ముందడుగు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల కన్వీనర్ సందింటి శ్రీనివాసులు రెడ్డి,బుచ్చినాయుడు కండ్రిగ మండల కన్వీనర్ వాటంబేడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### స్పీక్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**పుత్తూరు, మేజర్ న్యూస్:**

స్పీక్ కంపెనీ అధ్వర్యంలో శుక్రవారం నాగలాపురం మండలంలోని రైతులందరికీ పంటలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రీజనల్ ఆఫీసర్ సి. గంగాధరం తెలిపారు. ఈ అవగాహన సదస్సును నాగలాపురం మండలంలోని టీ.ఆర్. ఆర్ కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సదస్సులో రైతులకు వరి, వేరుశనగ , చెరుకు, మామిడి, పూలతోట పంటల పై ఎరువుల గురించి మందుల పిచికారి గురించి వివరిస్తూ యాజమాన్య పద్ధతులు మరియు పంటలకు సోకే చీడపీడలు, తెగుళ్ల వంటి సస్యరక్షణ చర్యలపై దిగుబడిని ఎలా సాధించాలో తెలియజేస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నాగలాపురం మండలంలోని చుట్టుపక్కల ఉన్న గ్రామ రైతులు విచ్చేసి పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమానంతరంం సదస్సుకు విచ్చేసిన రైతులందరికీ భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## లారీ ఢీకొని విద్యార్థి మృతి

**పుత్తూరు, మేజర్‌న్యూస్!**



పుత్తూరు పట్టణంలోని ఆరేటమ్మ గుడి వద్ద బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బుచ్చినాయుడు కండిగ, గ్రామానికి చెందిన దినకర్ (14)అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పుత్తూరు పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. వెనుకగా వస్తున్న లారీ తొక్కించడంతో మరణించినట్లు సమాచారం. మృతుడు తండ్రి సుధాకర్ పుత్తూరులో ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు.

## కాణిపాకం వినాయకునికి రూ: 2 లక్షలు విరాళం

**ఐరాల, మేజర్ న్యూస్:**



కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టకి 50,001 రూపాయాలు,స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కి1,51,116 రూపాయలు చొప్పున మొత్తం 2,01,117 రూపాయలను విజయవాడకు చెందిన షణ్ముఖ అనేదాత, కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం విరాళంగా ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎం.మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు చేతుల మీదకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ విరాళా దాతలకు. ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్, ఆలయ ఈవో ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయ ట్రస్టుబోర్డు కోఫీషియో సభ్యులు యన్.సోమశేఖర్, పనేంద్ర కుమార్ శర్మ టెంపుల్ ఇన్ విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీగా యశోద బాధ్యతలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



తిరుపతి రూరల్ ఎంపీపీగా యశోద బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపీపీగా ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తుడా ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయనను వైసీపీ చంద్రగిరి ఇన్చార్జిగా ప్రకటించడంతో ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇప్పటివరకు వైస్ ఎంపీపీగా ఉన్న యశోద ఎంఆర్ పల్లిలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధ్భంగా పలువురు వైసీపీ నాయకులు, అదికారులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్**

యుటియఫ్ వరదయ్యపాలెం శాఖ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండల విద్యాశాఖ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే సేవలను స్మరించుకోవడం జరిగింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని మండల విద్యాధికారి సరస్వతి తెలియజేశారు. మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారని, సమాజంలో వారి సేవలు యెనలేనివని మండల విద్యాధికారి గున్నయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ గౌరవ అధ్యక్షులు రాజమోహన్ బాబు, అధ్యక్షుడు శశికుమార్, ప్రధాన కార్యదర్శి సురేష్ భగవాన్, శాంత, రాధారాణి, వసంత, వెంకట మోహన్, వెంకునాయుడు, కొండలరావు, తిరుపతి నాయుడు, రాజు, నవీన్ కుమార్, రామారావు, గొవిందరావు **తదితరులు పాల్గొన్నారు.**

## గవర్నర్, సీఎంను కలిసిన ఎస్వీయూ విసి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



రాష్ట్ర గవర్నర్, కులపతి ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం జగన్ మోహన్ రెడ్డి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్న త విద్యా మండలి ఛైర్మ న్ ఆచార్య కె. హేమ చంద్రారెడ్డిలను ఉప



కులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి కలిశారు. ఇటీవల శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యా లయం ఉపకులపతి బాధ్యతలు చేపట్టిన ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి బుధవారం విజయవాడలో వేరువేరుగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. విశ్వవిద్యాలయం ఉన్నతికి సహకరించాలని వారు ప్రభుత్వ పెద్దలను కోరారు. గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రి, ఛైర్మన్ సానుకూలంగా స్పందించి నట్లు విసి తెలిపారు.

## జగన్నాథ రెడ్డి అంత్యక్రియల్లో..

## - తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

### - అత్యవసరాల కోసం రూ.20 వేలు ఆర్థిక సాయం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తసానంబట్లకు చెందిన జగన్నాథ రెడ్డి అంత్యక్రియల్లో బుధవారం తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అత్యవసరాల కోసం రూ.20 వేలు నగదును అందజేశారు. మృతుని బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఏ అవసరమొచ్చినా మేమంతా ఉన్నామంటూ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. పంజాబి డాబా వద్ద ప్రమాదాల నియంత్రణకు, వేగ నిరోధక చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు.

# వైకాపా ప్రభుత్వంలో ముస్లింలకు సంక్షేమం శూన్యం

**- టిడిపి మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు జాఫర్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

వైకాపా ప్రభుత్వం ముస్లింలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని టిడిపి మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు జాఫర్ తెలిపారు. బుధవారం నగరం లోని స్థానిక తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో టిడిపి మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు జాఫర్ అధ్వర్యంలో టిడిపి మైనారిటీనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తి వైఫల్యం చెందిందని, ముస్లింపై జరుగుతున్న అరాచకాలను గమనిస్తూన్న ముస్లింలందరూ తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతూ రాష్ట్రమంతటా మైనార్టీలు వలసలు కొనసాగుతున్నదని కావున వైసీపీ ప్రభుత్వంలో కొనసాగుతున్న ముస్లిం మైనార్టీలు కూడా తొందరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నారని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పతనం ఖాయమైనది. ముస్లిం మైనార్టీ లందరూ రాబోయే 2024 లో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతూ ఈ అరాచక పాలన తరిమికొట్టాలని ఆంధ్ర రాష్ట్ర ముస్లిం మైనార్టీలు భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకుడు నౌషాద్, మైనారిటీ పార్లమెంట్ నాయకుడు మున్నా, నగర అధ్యక్షులు అక్తర్ భాష, నగర ప్రధాన కార్యదర్శి నవాజ్ భాషా, సయ్యద్ఆన్సర్, గౌస్ బాషా, జిలాని, ఆన్సర్, మహబూబాషా, సర్దార్, సాహిల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:**



నగర పాలక పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన కనీస సౌకర్యాలు ఉండాలని నగర కమిషనర్, ఏఈఆర్వో డా. జె అరుణ చెప్పారు. బుధవారం కమిషనర్ ఎం.బండపల్లి ప్రాథమిక పాఠశాలలోని 51వ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో నీటి సరఫరా, విద్యుదీకరణ, మరుగుదొడ్లు, రాంపుల నిర్మాణం, ఫర్నిచర్ సౌకర్యాలను పరిశీలించారు. నగరపాలక పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సంబంధిత అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని, ఫోటోలతో సహా అందుబాటులో ఉన్న, లేని సౌకర్యాలపై నివేదిక సమర్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, సీఎంఎం గోపి, బిఎల్వోలు పాల్గొన్నారు.

### బైజూస్ పై విద్యార్థి సంఘాలు దాడి

## ముగ్గురు అరెస్ట్

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

తిరుపతి నగరంలోని బైజూస్ కోచింగ్ సెంటర్ కార్యాలయం పై విద్యార్థి సంఘాలు దాడి చేశారు. ఈ దాడిలో ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ విద్యార్థి సంఘాలు ఎనిమిది మంది దాడి చేసినట్లు వీడియోలో వైరల్ అయింది. దాడి చేసిన వారిలో ఇరువురిని ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అధికారులు గుర్తించి అలిపిరి పోలీసులకు అప్పగించారు. మరోకరుని కూడా చిత్తూరు సమీపంలో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. స్థానిక అన్నారావు సర్కిల్ సమీపంలోని బైజూస్ సంస్థ కార్యాలయం పై మంగళవారం దాడి చేసి అందులోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. దీంతో దాడి చేసిన వారిని అరెస్టుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. దీనిపై స్పందించిన ఎస్పీ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేయడంతో పోలీసులు ఇప్పటికే ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, దాడికి పాల్పడిన మరికొందరి కోసం వెతుకులాట ప్రారంభించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## గ్లాపింగ్ పోటీలలో పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి గ్లాపింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి తెలిపారు. డిసెంబర్ 28 నుంచి 31 వరకు విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ గ్రాఫింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 9 మంది మెడల్స్ సాధించడంతోపాటు జాతీయ స్థాయి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలు ద్వితీయ సం..విద్యార్థులు ఎన్.సుప్రియ-గోల్డ్ మెడల్, బి.మేఘన- బ్రాంజ్ మెడల్, ప్రథమ సం...జె.శైలజ -సిల్వర్, కే.రెడ్డి కౌసల్య,-సిల్వర్, పీ.స్ఫూర్తి సిల్వర్, డి.రిజ్వాన-బ్రాంజ్ మెడల్, వి.లక్ష్మీ ప్రసన్న-బ్రాంజ్ మెడల్, పి. చరిత్ర-బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి, సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, చదువులో ఏకాగ్రత, మానసిక పరిపక్వత, టీం స్పిరిట్ లక్షణాలను అలవర్చుకుని ముందుకి సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రిన్సిపల్, హాస్టల్ వార్డెన్ డా.స్నేహలత, స్టూడెంట్స్ కౌన్సిల్ సభ్యులు డా.జయమ్మ అధ్యాపకులు అభినందించి మిగతా విద్యార్థినిలంతా ఇదే క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని కోరారు.

## బాల్య దశలో లింగ సమానత్వ భావాలు తెలియజేయాలి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



బాల్య దశలో నుంచే లింగ సమానత్వ భావాలను పిల్లలకు తెలియజేయాలని మహిళా అధ్యయన కేంద్రం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్.ఇ.కోన ప్రభ అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకోదండరామ హైస్కూల్లోని 9వ తరగతి విద్యార్థులకు లింగ వివక్షతపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.కోన ప్రభ మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలల్లోనూ రాణిస్తున్నారన్నారు. తరతరాలుగా సమాజంలో పాతుకుపోయిన లింగ వివక్షత కారణంగా స్త్రీలు అనేక అవరోధాలు, అన్యాయాలు హింసను ఎదుర్కొంటున్నారని చెప్పారు. గర్భస్థ దశ నుంచి చనిపోయే వరకు జీవితంలో గల అన్ని దశల లోనూ స్త్రీలు లింగ వివక్షతకు గురౌతున్నారన్నారు. మహిళా సాధికారతకు, దేశాభివృద్ధికి లింగ వివక్షత అడ్డంకిగా వున్నదని, లింగ వివక్షతను రూపుమాపాలంటే బాల్య దశలో బాల బాలికలిద్దరూ సమానమనే సమానత్వ పరమైన భావాలను పిల్లల్లో పెంపొందింప జేయాలన్నారు. లింగ వివక్షత పై సమగ్ర అవగాహన పెంపొందించుకొని లింగ సమానత్వ సాధన దిశగా విద్యార్థులు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ అభ్యాసాల ద్వారా లింగ వివక్షత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర రీసర్చ్ అసిస్టెంట్స్ డాక్టర్ ఎం.ఇంద్రాణి, వి.ప్రీతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:**

రాష్ట్రంలో చేనేత కార్మిక కార్మికుల బతుకులు సంక్షోలో పడిందని ప్రభుత్వం నుంచి తగిన కేయుత అందడం లేదని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 33 సంవత్సరాలుగా టీనేత కార్మికుల యూనియన్ చేనేత కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్నదని ఆయన అన్నారు. చేయలేదు కార్మికుల పరిస్థితి నేడు దీర్ఘంగా ఉందని ఉపాధి కూడా కరువైందన్నారు. ఎక్కడ చూసినా ఆకలి చావులు ఆత్మహత్యలే కనపడుతున్నాయన్నారు. దేశంలోనే 18 శాతం తేనెతో ఉత్పత్తులు మన రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కార్మికుల్ని ఆదుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో చేనేత రంగం అతిపెద్ద రెండవ ఉపాధి రంగమన్నారు. 2.79 లక్షల నూలు మరియు పట్టు చేనేత మగ్గాలు ఉన్నాయన్నారు. దీంతో సుమారు 10 లక్షల మంది చేనేత కార్మికులకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నది అన్నారు. నాల్గవ జాతీయ చేనేత గణాంకాల ప్రకారం 70 శాతం మంది చేనేత కార్మికుల ఆదాయం నెలకు 5000 రూపాయలు మాత్రమే అన్నారు. చేనేత కార్మికుల డిమాండ్లు చేనేత రిజర్వేషన్ చట్టాలైన 22 పరకాల రిజిస్ట్రేషన్ చట్టం 59 శాతం చలవల నువ్వు కట్టాలని అమలు చేయాలి, నేతన్న నేస్తం పథకాన్ని అనుబంధ వృత్తుల వారికి కూడా అమలు చేయాలి, చేనేత రంగాన్ని ఉపాధి కల్పనారంగంగా ప్రభుత్వం గుర్తించి వారికి ప్రభుత్వము సహకార సంఘాల ద్వారా నిరంతరం పని ఉపాధి కల్పించాలి, చేనేత వస్త్రాలను జీరో జిఎస్టి చేయాలి, చేనేత వస్త్రాల ఉత్పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి, చేనేత కార్మిక కుటుంబాలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలి, 2024 క్యాలెండర్ ఆవిష్కరణ చేనేత కార్మిక యూనియన్ ముద్రించిన 20 24 సంవత్సరం క్యాలెండర్ తేనేత కమిటీ ఆవిష్కరించారు. అనంతరం జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీతలకు సత్కారం జరిగింది. ఈ విలేకరి సమావేశంలో షణ్ముఖ వర్మ కుప్పయ్య శెట్టి జింక వెంకటరమణ రామ్మోహన్ చేయలేదు కార్మికులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే : కల్లూరి నాగరాజుగౌడ్



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

స్త్రీల విద్యాభివృద్ధి, వారి హక్కుల కోసం పోరాడిన మహిళా ఉద్యమకారిణి,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజుగౌడ్ కొనియాడారు. బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి పురస్కరించుకొని నరసింహ తీర్థం రోడ్డులో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ నేడు మహిళలు గొప్ప స్థాయిలో ఉన్నత శిఖరాలు చేరుకుంటున్నారంటే దానికి కారణం సావిత్రి బాయి పూలే అని గుర్తు చేశారు.తన భర్త జ్యోతిభాపులేను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే లక్ష్యలు, ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని, దేశానికి మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు. నేటి యువత ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సావిత్రిబాయి పూలేను విద్యార్థినిలు స్ఫూర్తిగా తీసుకొని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆదిలక్ష్మి, బీసీ సంఘం కార్యదర్శి సోమశేఖర్, మధు మార్గచార్యులు, విద్యార్థి విభాగం అధ్యక్షులు గంగోరు వాసు కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు రామరంజన్ ముఖర్జీ హాల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రొఫెసర్ తిరుమల రామశ్రీ, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ, ఇంజినీరింగ్ విభాగం, ఎన్ఎస్‌యు ఛైర్‌పర్సన్, వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి తన అధ్యక్ష ప్రసంగంలో సావిత్రి భాయి పూలె స్వార్థం కోసం కాకుండా సమాజంలో అందరికి సమానత్వం కోసం, వివక్షత లేని, మూఢచారాలు లేని శాస్త్రీయ విద్యా కోసం ఎన్నో అవమానాలను, ఎదురించి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి చదువు చెప్పిన తల్లి నిజమైన సరస్వతి దేవి సావిత్రి భాయి పూలె అని కొనియాడారు. రిజిస్టర్ ఆర్ జె రామశ్రీ సావిత్రి బాయి పూలే బోధనా జీవితం గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నిర్వాహక కమిటీ విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త డా.పరమిత పాండా, అదనపు సమన్వయకర్త డా.లీనాచంద్ర, డా.ఎం.సుజాత, డా.నాగలక్ష్మి, మహిళా అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు

# నగర అభివృద్దే మాప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే భూమన

## - మరింత అభివృద్ధికి కౌన్సిల్ కృషి : మేయర్ శిరీష

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



నగర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ నిరంతరం తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే, టీటీడి ఛైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేసారు. కార్పొరేషన్ పరిధిలో నాలుగు ప్రాంతాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, మేయర్ డాక్టర్ శిరీష తో కలిసి ప్రారంభించారు. బుధవారం సంజయ్ గాంధి కాలనీ, ఎస్.కె.పాస్ట్ పుడ్ సెంటర్ నుండి మసీదు వరకు 46.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, రెడ్డిగుంట, తిరుమల రెడ్డి నగర్‌లో 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డులు, మురికి కాలువలను, తాతయ్యగుంట వెటర్నరీ ఆసుపత్రి వద్ద 78 లక్షలతో నిర్మించిన వార్డు సచివాలయ సముదాయాలను, రవీంద్రనగర్ వద్ద 70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను, డ్రైన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ భవిషత్తులో తిరుపతి నగరం మరింత అభివృద్ది సాదించాలనే లక్ష్యంతో కార్పొరేషన్ కౌన్సిల్, అధికారుల సహకారంతో ముందుకు వెలుతున్నామన్నారు. అన్ని వార్డుల్లో అవసరమైన రహదారుల నిర్మాణాలు, కాలువల మరమ్మత్తులు, భవనాల నిర్మాణాలు చేపట్టడం, మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతున్నదని, అదేవిధంగా ప్రభుత్వం వైపు నుండి అర్హులైన ప్రజలకి అందాల్సిన పథకాల ప్రతిపలాలను అందేలా తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలబడాలని ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి విజ్ఞప్తి చేశారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్దికి కౌన్సిల్ సభ్యులు అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు ఆధం రాధాకృష్ణ రెడ్డి, ఆదం లీలావతి, దొడ్డారెడ్డి ప్రవళ్ళికా రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు బొకం అనీల్ కుమార్, తిరుపతి మునిరామిరెడ్డి, నరేంద్రనాథ్, దూది కుమారి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, టౌన్ బ్యాంక్ ఛైర్మెన్ కేతం జయచంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దేవదానం, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి రెడ్డి మునిశేఖర్ రెడ్డి, మార్కెట్ గురవరెడ్డి, దూది శివ, శేఖర్, చోటా భాయ్, గపూర్, రవి, చింతా భరణీ యాదవ్, రమేష్ రెడ్డి, చింతా రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష క్యాంపుల ఆకస్మిక తనిఖీ

**ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స**

**ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి దేవి**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి చిత్తూరు నగరం నదు గల టెలిఫోన్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్, మాపాక్షి అర్బన్ హెల్త్ సెంటర్ను, బండపల్లి నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష–2 క్యాంపును ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం కింద కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సంపూర్ణ వైద్యం ప్రతి ఇంటికి ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని.ప్రజలకు అవసరమైన వైద్య సేవలు, ఏడు పరీక్షలు, 92 రకాల మందుల పంపిణీ, స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య సేవలు, కంటి వైద్య సేవలు తు"చ తప్పక నిర్వహించి ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించి , అత్యవసర కేసులను కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని , ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స చేయడం జరుగుతుంది.ఈ జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని ప్రతి అధికారి బాధ్యతతో నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సయ్యద్, స్పెసలిస్ట్ డాక్టర్లు, స్థానిక వైద్యాధికారులు, స్టాఫ్ ,ప్రజలు పాల్గొన్నారు.

# నరసింగాపురం ప్రజల అభిమానం వెలకట్టలేనిది..

**- ప్రతి చోటా అద్భుత ఆదరణ, విశేష స్పందన..**

**- "పులివర్తి నాని" గెలుపు ఖాయమంటున్న గ్రామస్తులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి మండలం, నరసింగాపురం పంచాయితీ ప్రజల అభిమానం వెలకట్టలేనిదని, ప్రతి ఇంటా అద్భుతమైన ఆదరణ చూపిస్తున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. బుధవారం లి"మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ"లి కార్యక్రమాల్లో భాగంగా ఆమె మండల నాయకులతో కలిసి పర్యటించారు. ప్రజలు ఆమెకు హారతులు పట్టి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ పరిసరాల్లో స్వర్ణముఖి నది ఉందని, ఇసుక మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుకను తోడేస్తున్నారని స్థానిక రైతులు ఆమెతో మొరపెట్టుకున్నారు. 20అడుగుల మేర ఇసుక తోడేయడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోయారు. ఇసుక అక్రమ రవాణా వల్ల నదికి ఆనుకుని ఉన్న స్మశానం కూడా వరదల్లో కొట్టుకుపోయిందని గుర్తు చేశారు. ఇసుక మాఫియాను పూర్తి స్థాయిలో అరికట్టగలిగేది ఒక్క తెలుగుదేశం పార్టీనే"నని ఆమె అన్నారు. పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇస్తే ఖచ్చితంగా మంచి పనులు చేస్తారని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అవిలాల గ్రామ సమస్యలకు పరిష్కారం చూపండి..

**- పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇప్పించండి...**

**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని" దృష్టికి గ్రామస్తుల సమస్యలు..**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**

తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయితీలో సమస్యలు తిష్ట వేశాయని, ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నా పట్టాలు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి తెలిపారు. కొందరికి మఠం భూములు రెగ్యులరైజ్ చేసి పట్టాలు మంజూరు చేసి మరికొందరికి మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాలలో భాగంగా పులివర్తి నాని అవిలాల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాలు, డ్రైనేజీ, కాలువలు లేక పంచాయితీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందని పులివర్తి నాని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.